



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 90 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 మంగళవారం 10 జూన్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్






## మోదీ11 ఏళ్ల
# పాలనను స్వర్ణయుగం

ఆర్థిక పునరుద్ధరణ,జాతీయ భద్రతకు పెద్దపీట స్వయం సమృద్ధి దిశగా దేశం

శీఘ్రంగా పురోగమిస్తోంది మోడీ పాలనపై హోంమంత్రి అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ,జూన్9(సమయజ్యోతి):



ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్ల పాలనను స్వర్ణయుగంతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పోల్చారు. చెక్కుచెదరని సంకల్పం, అవిశ్రాంత కృషి, ప్రజాసేవ పట్ల అంకిత భావంతో కూడిన స్వర్ణయుగంగా మోదీ పాలనను పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మూడోసారి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా అమిత్‌షా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పదకొండేళ్లలో ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోందని అమిత్‌షా అన్నారు. బలమైన నాయకత్వం, దృఢ సంకల్పం, ప్రజాసేవ చేయాలనే తపన ఉంటే సుపరిపాలన సాధ్యమేనని మోదీ ప్రభుత్వం నిరూపించిందని వివరించారు. 2014లో పరిస్థితిని ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టినప్పుడు దేశంలో విధానపరమైన అచేతన స్థితి, నాయకత్వ కొరత, తారాస్థాయిలో అవినీతి ఉండేదని చెప్పారు.



## 11 ఏళ్ల పాలనలో లోపించిన జవాబుదారీతనం: రాహుల్

న్యూఢిల్లీ,జూన్9(సమయజ్యోతి):

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో జవాబుదారీతనం లోపించిందని, కేవలం ప్రచారార్భాటమే కనిపిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. వర్తమానం గురించి కేంద్రం మాట్లాడటం మానేసి 2047 గురించి కలలు కంటోందని విమర్శించారు. మహారాష్ట్రలోని థానే జిల్లాలో ప్రయాణికులతో కిక్కిరిసిన లోకల్ ట్రైన్ నుంచి కిందపడి నలుగురు ప్రయాణికులు ఆదివారం మృతిచెందడం, ఆరుగురు గాయపడిన ఘటన అనంతరం రాహుల్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో సంతాపం ప్రకటించారు.



## కొత్త మంత్రులకు శాఖల
# కేటాయింపు

మంత్రివర్గ విస్తరణ చేసినా వారికి శాఖల కేటాయింపు కోసం మరోమారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దలను కలువనున్నారు. సొంతంగా శాఖల కేటాయింపు చేసుకునే స్వేచ్ఛ కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రులకు లేదు. అందుకే రాహుల్ బృందాన్ని కలిసి చర్చించాల్సి ఉంది. ఈ క్రమంలో కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్న మంత్రుల శాఖల కేటాయింపుపై ఆయన అధిష్టానంతో చర్చించనున్నట్లు సమాచారం. ఇందుకోసం సిఎం ఢిల్లీ పర్యటన అనివార్యం అయ్యింది. అలాగే పార్టీ కార్యవర్గ విస్తరణపై చర్చించనున్నట్లు తెలియవచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై భారీ బహిరంగ సభలు పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనికి సంబంధించి సభల తేదీలను ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనికితోడు మంత్రివర్గంలో చోటు కోసం యత్నించి విఫలం అయిన వారి నిరసనలపైనా చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చోటు దక్కించుకున్న ముగ్గురికి నేడో, రేపో శాఖలు కేటాయించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆదివారం పొద్దు పోయాక కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తారనే ప్రచారం సాగింది. సామాజిక మాధ్యమాల్లో వారికి ఏయే శాఖలు కేటాయిస్తారో కూడా ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం మాత్రం ఆయా మంత్రులకు శాఖల కేటాయింపుపై సోమవారం లేదా మంగళవారం ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలనే కొత్తవారికి ఇచ్చే చాన్స్ ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా ఎవరికీ కేటాయించని శాఖలు చాలా ఉన్నాయి.

అవన్నీ కూడా సీఎం వద్దే ఉన్నాయి.

## శాఖల పునర్వ్యవస్తీకరణ కూడా చేపట్టే అవకాశం

## అసమ్మతి రాగాన్ని అధిష్టానం ముందుంచే యత్నం

## అధిష్టానం పెద్దల అనుమతి కోసం ఢిల్లీకి సిఎం



# నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం

2లో.

- కేబినేట్ ఆమోదంతోనే నిర్మాణానికి ఆమోదం
- సిడబ్ల్యూసి, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు
- సమిష్టి నిర్ణయంతోనే మేడిగడ్డ నిర్మాణం
- అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ
- కమిషన్ ముందు హరీష్ రావు వాంజ్మూలం
- ఆధారాలు కూడా సమర్పించానని మీడియాకు వెల్లడి

హైదరాబాద్,జూన్9(సమయజ్యోతి):

మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు చెప్పారని హరీష్ రావు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. కమిషన్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం హరీష్‌రావు విచారణకు హాజరయ్యారు.

హైదరాబాద్,జూన్9 (సమయజ్యోతి):

డిమాండ్ చేశారు. ప్రభాకర్‌రావుకు కేసీఆర్ కుటుంబంతో అమెరికాలో కౌన్సిలింగ్ పూర్తయిందని అందుకే ఆయన లొంగిపోయారని చెప్పారు. కాంగ్రెస్, భాజపా, భారాస నేతల ఫోన్లు ట్యాప్ చేశారని విమర్శించారు. జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు అన్నారు. ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలి. ఫోన్ ట్యాప్ చేసి ఏం చేశారు? ఆడియోలు ఎవరికి పంపారు? ట్యాపింగ్ ఆడియోలను అడ్డుపెట్టుకొని ఎవరిని బెదిరించారు అన్న విషయాలు

## ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్
# బయటపెట్టాలి

ఎందరో కార్యకర్తల ఉసురు పోసుకున్న దుర్మార్గుడు

జడ్జిలతో సహా ఎందరో ఫోన్లు ట్యాప్ చేసిన నీచుడు

ప్రభాకర్ రావుకు అమెరికాలో కెసిఆర్ కుటుంబం కౌన్సింలింగ్

కాంగ్రెస్ పాలనలో ఒక్క అవినీతి కేసు కూడా గట్టెక్కడం లేదు

కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్



మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు .. నీచుడు, అతను మామూలోడు కాదు, ఎంతో మంది ఉసురుపోసుకున్నాడని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్ విచారణకు హాజరయ్యాడన్నారు.అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిందని బండి వ్యాఖ్యానించారు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్న వ్యక్తి ప్రభాకర రావు అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ విచారణలో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పథకం మేరకే లొంగిపోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని బయటకు రావాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క అవినీతి కేసు విచారణ ముందుకు సాగలేదు. ప్రభాకర్‌రావు, సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ డిమాండ్ చేశారు. మిగతా 2లో

## మల్‌రెడ్డికి బుజ్జగింపులు



రంగారెడ్డి,జూన్9(సమయజ్యోతి):

మంత్రివర్గ విస్తరణలో చోటు- దక్కక పోవడంతో అసంతృప్తిగా ఉన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని సోమవారం మంత్రి శ్రీధర్ బాబు తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి తొర్రూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గడిచిన పది సంవత్సరాలు పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ కార్యకర్తలు, పార్టీని కాపాడిన నేత మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు అని ఆయన ఆవేదనను పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఇతర పార్టీ పెద్దలు మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి మాట్లాడారని అన్నారు. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ నిరుత్సహానికి గురి కాకుడదని సూచించారు.

# బద్నాం చేయడమే కాంగ్రెస్, బిజెపిల లక్ష్యం

## మరో దేశంలో అయితే కాళేశ్వరానికి బ్రహ్మరథం

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,జూన్9(సమయజ్యోతి):

మరో దేశంలో అయితే కాళేశ్వరానికి బ్రహ్మరథం పట్టేవారని కెటిఆర్ అన్నారు. కాళేశ్వరం ప్రయోజనాలు ప్రజలకు తెలుసని, కేసీఆర్‌ను బద్నాం చేయడమే భాజపా, కాంగ్రెస్ అజెండా అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌అన్నారు. కాళేశ్వరం అంశంపై ఏర్పాటు- చేసిన సిట్ ఎదుట సోమవారం మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో కేటీ-ఆర్ కాళేశ్వరం గురించి మీడియాతో మాట్లాడారు. మరో దేశంలో ఈ ప్రాజెక్టును నిర్మించి ఉంటే చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేదని, మన దేశంలో కాంగ్రెస్, భాజపా రాజకీయాలకు పావుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు అనేది వ్యక్తిగత నిర్ణయం కాదు. మంత్రివర్గ ఆమోదంతోనే నిర్మాణం చేపట్టాం. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం. ఆచరణలో పెట్టే బాధ్యత అధికారులు, యంత్రాంగంపై ఉంటు-ంది. ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగలేదు. కాళేశ్వరం అంశంలో దాచాల్సిందేమీ లేదు. అసత్య ఆరోపణలు చేస్తూ నోటీ-సులతో వేధిస్తున్నారు. కమిషన్ ముందు హరీశ్‌రావు పూర్తి అంశాలు వివరించారు. కేసీఆర్ కొత్తగా చెప్పేదేమీ ఉండదు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసే విధ్వంసకర కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నడుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు భయపడే వారెవరూ భారాసలో లేరు. మీడియా మేనేజ్‌మెంట్‌తో ప్రధాని మోదీ దృష్టిలో పడేందుకు రేవంత్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు.

# చెలరేగిన మావోయిస్టులు

## మందుపాతర పేల్చి ఎఎస్పీ హతం

## ఛత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లాలో ఘటన

రాయ్‌పూర్,జూన్9(సమయజ్యోతి):

వరుస ఎన్‌కౌంటర్లతో మావోలు తుడిచిపెట్టుకు పోయారని భావిస్తున్న తరుణంలో వారు విరుచుకు పడ్డారు. మందుపాతరలతో మరోమారు అలసజడి సృష్టించారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి ఒడిగట్టారు. దోంద్రా సమీపంలో పోలీసు వాహనాన్ని ఐఈడీతో పేల్చేశారు. ఈ ఘటనలో అదనపు ఎస్పీ ఆకాశ్ రావు గిరిపుంజే మృతి చెందారు. డీఎస్పీ, సీఐ సహా పలువురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను దగ్గర్లోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న అదనపు బలగాలు సంఘటనా స్థలికి చేరుకున్నాయి. మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. జూన్ 10వ తేదీన మావోయిస్టులు బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసు బలగాలు అప్రమత్తంగా ఉన్నాయి. ఆదివారం మావోలు చిక్వార్ గూడ వద్ద పొక్లెయిన్‌ను దహనం చేశారు. దీంతో ఆ ప్రదేశానికి వెళ్లేందుకు.. కాంటా-ఎరబోరా మార్గంలో ఏఎస్పీ ఆకాశ్‌రావ్, మిగిలిన సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు ప్రెజర్ ఐఈడీని పేల్చారు. దీంతో ఏఎస్పీ తీవ్రంగా గాయపడటంతో.. సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడే ఆయన తుదిశ్వాస విడిచారు. గాయపడిన వారికి కొంటా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ దాడిపై ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ- సీఎం విజయ్ శర్మ దిగ్భాం÷-రతిని వ్యక్తంచేశారు. ఆకాశ్‌రావ్ మృతికి సంతాపం తెలిపారు. ఆయన యోధుడని కొనియాడారు. ఆయన మృతి విషాద క్షణమన్నారు. మావోయిస్టు పార్టీ అగ్ర నేత మాడ్వి హిడ్మా సొంత గ్రామం పూవర్తి గ్రామ పటేల్ రామయ్యను శనివారం రాత్రి ఘోరంగా హత్య చేశారు. మావోయిస్టులే ఈ ఘాతుకానికి పాల్పడ్డట్లు- తెలుస్తోంది. దాదాపు 15 మంది పదునైన ఆయుధాలతో అతనిపై దాడి చేసి పొడిచి చంపారు. అతడు పోలీస్ ఇన్ఫార్మర్ అనే అనుమానంతోనే ఈ ఘాతుకానికి ఒడికట్టినట్లు తెలుస్తోంది. బస్తర్ డివిజన్‌లోని బస్తర్, బీజాపూర్, దంతెవాడ, కాంకేర్, కొండగావ్, నారాయణ్‌పూర్, సుక్మా జిల్లాల్లో మావోయిస్టుల కార్యకలాపాలను కట్టడి చేయగలిగితే దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని అణిచివేయొచ్చుననే లక్ష్యంతో భద్రతా బలగాలు ఇక్కడ ఆపరేషన్లు మొదలుపెట్టాయి. ఛత్తీస్‌గఢ్‌లో 2023లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల్లో 90 శాతం ఈ డివిజన్‌లోనే జరిగాయి. బస్తర్‌పై 'గురి'పెట్టిన బలగాలు మావోయిస్టుల అణిచివేతలో దూకుడు ప్రదర్శిస్తున్నాయి. మరోవైపు ఇంద్రావతి టైగర్ రిజర్వ్‌లో భద్రతా దళాలు నిర్వహించిన ఆపరేషన్‌లో భారీ విజయాలు సాధించాయి. గుండెకోట గ్రామం వద్ద మావోల ప్రధాన కార్యదర్శి బసవరాజు, ఇంద్రావతి -టైగర్ రిజర్వులో పార్టీ కేంద్ర కమిటీ- సభ్యుడు సుధాకర్ సహా పలువురిని నేల కూల్చాయి.

# సిఎం పదవిని తాకట్టు పెట్టిన రేవంత్

## రాహుల్, రేవంత్ మాటలను నమ్మి మోసపోయిన జనం

## బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు

హైదరాబాద్,జూన్9(సమయజ్యోతి):

లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాటలు నమ్మి రాష్ట్ర ప్రజలు మోసపోయారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. 11 ఏళ్ల నరేంద్ర మోడీ పాలన, రేవంత్ రెడ్డి 18 నెలల పాలన బేరీజు వేస్తే.. తెలంగాణ సీఎం పాలన ఏందో తెలుస్తుందన్నారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటున్నారని, ముఖ్యమంత్రి పదవిని రాహుల్ గాంధీ దగ్గర తాకట్టు పెట్టారని విమర్శించారు. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారని, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారని లక్ష్మణ్ మండిపడ్డారు. సోమవారం నాంపల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. 'ప్రధాని నరేంద్ర మోడీ భారత దేశాన్ని అగ్ర రాజ్యాల సరసన చేర్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో 4వ స్థానానికి తెచ్చారు. రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు. 11 ఏళ్ల మోడీ పాలన, రేవంత్ 18 నెలల పాలన బేరీజు వేస్తే.. రేవంత్ పాలన ఏందో తెలుస్తుంది. రాహుల్ గాంధీని కలవడానికి 45 సార్లు ఢిల్లీకి రేవంత్ వెళ్ళారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటు-న్నారు. ముఖ్యమంత్రి పదవిని రాహుల్ దగ్గర తాకట్టు- పెట్టారు. తెలంగాణ నుండి ఢిల్లీకి మూటలు మోస్తున్నారు. రాహుల్ రాయబారివా లేదా తెలంగాణకు జవాబుదారివా రేవంత్. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారు, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారు. ఈ రోజు కలెక్టర్లు, అధికారులు, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడాను. పనులు జరుగుతాయని మంత్రి హామీ ఇచ్చారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ చెప్పారు.



# ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయటపెట్టాలి

మొదటి పేజీ తరువాయి

ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డిపైనే కాదు...నాతోపాటు- కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు, జడ్జీల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు ట్యాప్ చేసిన ఘనడు. ప్రభాకర్ రావు వల్ల అనేక మంది జీవితాలు నాశనమైనయ్. ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయ్. భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడు.. ఆయన వల్ల భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకోలేని దుస్థితిని కల్పించారు ఎవరి ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్న బండి సంజయ్.. ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు? ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు.. ఆ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు? అన్నవి బహిర్గతం కావాలని బండి సంజయ్ అన్నారు. కోర్టు నిబంధనలకు లోబడే ప్రభాకర్ రావుపై కఠిన చర్యలు తీసుకోవాలని.. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోందని..18 నెలల పాలనలో ఏ ఒక్క అవినీతి కేసులో కూడా విచారణ ముందుకు సాగలేదని బండి విమర్శించారు. ఇకనైనా కోర్టులో గట్టిగా వాదనలు విన్పించాలని, ప్రభాకర్ రావు సహా ఆయన వెనుకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ అభిప్రాయ పడ్డారు. ఇలా ఉండగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల ఫోన్లు టాప్ చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రణీత్ రావు వ్యవహారం అనేక మలుపులు తిరుగుతోంది. ఫోన్ ట్యాపింగ్‌లో ప్రణీత్‌కు అండగా ఉన్నారంటున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి చాలా కాలం అక్కడే ఉండిపోయారు. ఇప్పుడు సుప్రీం ఆదేశాలతో హైదరాబాద్ వచ్చి సిట్ విచారణకు హాజరయ్యారు. ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే తాను సమాచారాన్ని ధ్వంసం చేశానని ప్రణీత్‌రావు వెల్లడించిన సంగతి తెలిసిందే. కాగా, 2018 నుంచే తెలంగాణలో అక్రమ ట్యాపింగ్ దందా మొదలైనట్లు పోలీసులు గుర్తించారు. కాగా, మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు బంధువే ప్రణీత్ రావు. ప్రణీత్ కెరీర్‌లో అడుగడుగునా ప్రభాకర్ రావు అండగా ఉన్నట్లు- తెలుస్తోంది. ప్రభాకర్ రావు నల్గొండ ఎస్పీగా ఉన్నప్పుడే ప్రణీత్ ప్రొబేషన్ క్లియరెన్స్ అయ్యింది. అలాగే.. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్ కాగానే.. ప్రణీత్‌కు ఎస్ఐబీలో పోస్టింగ్ లభించింది. ఎస్ఐబీలో ఉన్న ఇతర ఇన్‌స్పెక్టర్లను కాదని ప్రణీత్‌ను వెనకేసుకొచ్చారని ప్రభాకర్‌పై ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే నిబంధనలకు విరుద్ధంగా ప్రణీత్‌కు డీఎస్పీగా ప్రమోషన్ ఇప్పించారని కూడా విమర్శలు వచ్చాయి.

# నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా పలు అంశాలపై కమిషన్.. హరీష్ రావును ప్రశ్నించింది. సుమారు 45 నిమిషాల పాటు హరీష్‌రావు విచారణ కొనసాగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్‌కు అన్ని ఆధారాలు సమర్పించానని తెలిపారు. మిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన అన్ని ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి ప్రశ్నకు హరీశ్‌రావు ఆధారాలు సమర్పిస్తూ సమాధానం ఇచ్చారు. ప్రధానంగా కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించింది. బ్యారేజీలలో నీళ్లను నింపడం, డిజైన్లు తయారీపై కమిషన్ ప్రశ్నించింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్‌రావు చూపించారు. కమిషన్ ముందు జీవోలు, డాక్యుమెంట్ ఆధారంగా సమాధానాలు చెప్పిన హరీష్ రావు. ఇరిగేషన్ మంత్రిగా ఎన్ని రోజులు పనిచేశానని హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది. జీవో 115 మంత్రుల సబ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేశారు? మంత్రుల సబ్ కమిటీ- ఏ అంశాలపై స్టడీ చేసింది? అని అడగ్గా రైతులకు ఎక్కువ సంఖ్యలో నీళ్లు అందించడానికి అప్పటి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని హరీష్ రావు తెలిపారు..సబ్ కమిటీలో తుమ్మల నాగేశ్వరరావు ఈటల రాజేందర్ హరీష్ రావు ఉన్నారు.సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి... తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చాం. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే... రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని,సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం. మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదు.. మేడిగడ్డ నిర్మాణానికి ముందు మంత్రులు అధికారులు అనేక సార్లు భేటీ- అయ్యారు. వ్యాప్కాన్స్ సంస్థ నివేదికల ఆధారంగా మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాం. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు సైతం రిపోర్టులు ఇచ్చారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్, కార్పొరేషణ్ ఏర్పాటు- కేబినెట్ అనుమతులపై హరీష్‌రావును కమిషన్ ప్రశ్నించింది.కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని, నోటి మాటలే కాదు.. ఆధారాలు కూడా సమర్పించానని చెప్పారు. కమిషన్ ఎదుట హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను 7 ప్యాకేజీలుగా విభజించి.. గతంలో పనులు చేశారని, తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని ప్రశ్నించారని, మహారాష్ట్రతో జరిపిన చర్చల మినిట్స్‌ను కూడా కమిషన్‌కు అందించానని హరీష్‌రావు తెలిపారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ నిర్మాణానికి.. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదని..ఈ క్రమంలో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య 5, 6 సమావేశాలు జరిగాయని, ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పినట్లు- చెప్పానన్నారు. కేసీఆర్ స్వయంగా ముంబై వెళ్లి అడిగినా ఆ ప్రభుత్వం ఒప్పుకోలేదని చెప్పినట్లు హరీష్‌రావు తెలిపారు. ప్రాజెక్టుకు రుణ సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, మంత్రి వర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని కమిషన్‌కు వివరించారు. కేంద్రప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ నుంచి కాకుండా బడ్జెట్ నుంచి నిధులు ఎందుకు కేటాయించారని పీసీ ఘోష్ ప్రశ్నించారు. జలాశయాల నుంచి ఎత్తిపోసిన నీటి వివరాలను అడిగారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఇంజినీర్లు చూసుకునే అంశమని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్‌రావు వివరించారు. కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించా. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. తమ్మిడిహట్టి వద్దే కట్టడానికి అన్ని ప్రయత్నాలు చేశామని చెప్పాను. దీనిపై అనాడే అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కోరాం. మీకు మీరుగా నిర్ణయించుకొని పనులు ప్రారంభిస్తే ఖర్చు వృథాగా మారే అవకాశం ఉందని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఐదారు సమావేశాలు జరిగాయి. కేసీఆరే స్వయంగా మహారాష్ట్ర వెళ్లి.. సీఎం ఫడణవీస్‌కు చెప్పే ప్రయత్నం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి.. భాజపా ప్రభుత్వం వస్తే.. మళ్లీ సంప్రదించాం. తమ్మిడిహట్టి వద్ద అనుమతించాలని.. ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పాం. ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోనప్పుడు మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర సీఎం చెప్పారు. ఏడేళ్లు మహారాష్ట్ర, ఢిల్లీ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా తమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ ఒప్పించడంతో తీవ్రంగా విఫలమయ్యారు. ఈ సమయంలోనే తమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని సెంట్రల్ వాటర్ కమిషన్ రెండు లేఖలు రాసింది. నీటి లభ్యత తక్కువ ఉందని.. ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖలో పేర్కొంది. అందుకే ప్రాజెక్టు రీ డిజైన్ చేయాల్సి వచ్చింది. సీడబ్ల్యూసీ నుంచి వచ్చిన మూడు లేఖలు కమిషన్‌కు ఇచ్చాం అని హరీశ్‌రావు అన్నారు.

# కొత్తగా వెయ్యి అంగన్‌వాడీల నిర్మాణం

## అంగన్‌వాడీల్లో చిన్నారుల ప్రవేశం

## జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవాలి

## మంత్రి సీతక్క ఆదేశాలు

హైదరాబాద్,జూన్9(సమయజ్యోతి):

అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయని, అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండని కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండని సూచించారు. కొత్తగా వెయ్యి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నామని, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నామని, పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లు పంపిణీ చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. సచివాలయంలో మంత్రి సీతక్క, సీఎస్ రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళా సంఘాలచే సోలార్ ప్లాంట్స్‌పెట్రోల్ బంక్స్ ఏర్పాటు-, నూతన మహిళ సభ్యుల గుర్తింపు, కిశోర బాలికలు-దివ్యాంగులు-వయోధిక మహిళా సంఘాల ఏర్పాటు-, ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల నిర్మాణ పనుల పురోగతి, మహిళా సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల స్కూల్ యునిఫామ్‌ల సరఫరా తదితర అంశాలపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహిచారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్షంతో కలెక్టర్లు పనిచేయాలి. తెలంగాణ రైజింగ్ 2047 సాకారం కావాలంటే మహిళా సంఘాలను బలోపేతం చేయాలి. మహిళా సంఘాలచే సోలార్ ఎ÷-లాంట్లు-, పెట్రోల్ బంకులు ఏర్పాటు- చేయించేలా కలెక్టర్లు కృషి చేయాలి. అక్టోబర్ 2న సోలర్ ఎ÷-లాంట్లు- ప్రారంభించే లక్షియంతో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి. ఇప్పటికే జిల్లాల వారిగా సోలార్ ఇనస్టాలేషన్ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. వారితో సమన్వయం చేసుకుని సోలార్ ఎ÷-లాంట్ల పనులు ప్రారంభించాలని అన్నారు. '22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులను నవంబర్ లోపు పూర్తి చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు పేద పిల్లలు వస్తారు. అంగన్వాడీలు, ప్రభుత్వ బడులు బాగుంటేనే తెలంగాణ బాగుంటు-ంది. వాటి ప్రభావం తెలంగాణ భవిష్యత్తు మీద ఉంటుంది. కాబట్టి వాటిపై స్పెషల్ ఫోకస్ పెట్టండి. ప్రభుత్వ పాఠశాల విద్యార్దులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నాము. ఈ విద్యా సంవ్సరానికి సంబంధించి 90 శాతం యునిఫామ్ కుట్టు- పనులు పూర్తయ్యాయి. పాఠశాల తెరిచే రోజు విద్యార్దులందరికి యునిఫామ్‌లను పంపిణి చేస్తాం. గతంలో స్కూల్లు స్టార్ట్ అయిన ఆరు నెలల తర్వాత యునిఫామ్‌లు అందేవి. అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయి. అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండి. ప్రైవేటు-, ప్లే స్కూల్లకు దీటు-గా అంగన్వాడీలను తీర్చిదిద్దండి. శిధిలావస్తలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండి. కొత్తగా వేయి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నాం, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండి' అని మంత్రి కలెక్టర్లకు సూచించారు. అత్యంత పేదరికంలో ఉన్నవాళ్లు, మారుమూల ప్రాంత మహిళలు, ఎస్టీ మహిళలు ఇంకా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ)ల్లో తక్కువగా ఉన్నారు. ప్రైవేటు- వడ్డీ వ్యాపారుల చేతిలో పేదల మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. అందుకే అర్హులైన ప్రతి మహిళా ఎస్‌హెచ్‌జీలో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. దివ్యాంగుల ధృవీకరణ పత్రాల కోసం 38 ఆసుపత్రుల్లో పరీక్షలు నిర్వహిస్తున్నాం. సకాలంలో దివ్యాంగులకు ధృవీకరణ పత్రాలు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి' అని మంత్రి సీతక్క కలెక్టర్లను ఆదేశించారు.

# రఘువంశీ తలపై గాయాలు.. కడుపులో కత్తిపోట్లు

## భార్యనే చంపించిందంటే నమ్మలేక పోయా

## రఘువంశీ హత్యపై

## మేఘాలయ డిప్యూటి సిఎం దిగ్భ్రాంతి

షిల్లాంగ్,జూన్9(సమయజ్యోతి):

హనీమూన్‌కు వచ్చిన జంట అదృశ్యం కేసులో భర్తను నవ వధువే హత్య చేయించిందన్న వార్త తనను షాకింగ్‌కు గురిచేసిందని మేఘాలయ డిప్యూటీ సీఎం ప్రిస్టోన్ త్యాన్‌సాంగ్ అన్నారు. పర్యాటకులకు తమ రాష్ట్రం సురక్షితమైన ప్రాంతమని చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ, తన భార్య సోనమ్‌తో కలిసి హనీమూన్ కోసం మేఘాలయ వెళ్లి అదృశ్యమైన ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో భర్త మృతదేహం జూన్ 4న బయటపడగా.. భార్య కోసం ముమ్మరంగా గాలిస్తున్న వేళ ఆమె యూపీ పోలీసుల ఎదుట లొంగిపోవడంతో అసలు విషయం బయటపడింది. సోనమ్ తన ప్రియుడు రాజ్ కుష్వాహాతో కలిసి సుపారీ గ్యాంగ్‌తో భర్తను చంపించినట్లు- ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. దీంతో పోలీసులు సోనమ్ ప్రియుడితో పాటు- మరో ముగ్గురిని అరెస్టు చేశారు. ఈ ఘటనపై మేఘాలయ డిప్యూటీ- సీఎం స్పందించారు. 'ఈ ఘటన గురించి తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యాను. ఇది నాకు నమ్మశక్యం కాలేదు. తొలుత నాకు సమాచారం రాగానే.. ఇది నిజమని అనుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రజల తరపున ప్రతిఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నా. పర్యాటకులకు మేఘాలయ సురక్షితమైన ప్రదేశం. దయచేసి రండి. సురక్షిత ప్రదేశం కాదంటూ కొందరు వ్యతిరేక ప్రచారం చేశారు. కానీ, నన్ను నమ్మండి. పర్యాటకులకు ఇది సురక్షితమైన రాష్ట్రం అన్నారు. అసలు ఈ కేసులో అసలేం ఏం జరిగిందో కచ్చితంగా తెలుసుకొనేందుకు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. హనీమూన్‌కు వచ్చిన నవదంపతుల అదృశ్యం కేసులో మిస్టరీని ఛేదించేందుకు పోలీసులు నిద్రల్లేని రాత్రులు గడిపారని డిప్యూటీ- సీఎం అన్నారు. ఈ దారుణ ఘటనలో ప్రమేయం ఉన్న వారిని గుర్తించి అరెస్టు చేయగలిగామని తెలిపారు. మరోవైపు, రాజా రఘువంశీ శరీరంపై అనేక గాయాలు ఉన్నట్లు- పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. ముఖ్యంగా తలపై రెండు చోట్ల తీవ్ర గాయాలను గుర్తించినట్లు- నివేదికలో వైద్యులు పేర్కొన్నారు.

# ప్రజావాణికి 135 ఫిర్యాదులు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 135 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో పాటు, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, ఏసీపీ వెంకటేశ్వర్ రావు లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రాథమిక పాఠశాలలోనే విద్యాభ్యాసం చేయాలి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

జలాల్పూర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అభిమన్యు నిర్వహించిన సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. ప్రీ ప్రైమరీ నుండి 5వ తరగతి వరకు జలాల్పూర్ ప్రాథమిక పాఠశాలలో చదివించాలి. ఈ పాఠశాల నిర్వహణకు ప్రత్యేక విద్యా కమిటీ ఏర్పాటు చేసుకోవాలి. గ్రామ విద్యార్థులను తల్లిదండ్రులు ఈ పాఠశాలలోనే చదివించాలని దీని కొరకు అందరూ విధిగా బాధ్యత వహించాలి. ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతులు, మండల విద్యాశాఖ, విద్యా కమిటీ మాత్రమే బాధ్యత వహించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# మంత్రివర్గంలో మైనారిటీలకు చోటు దక్కక పోవడం - శోచనీయం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

రాష్ట్ర మంత్రివర్గంలో మైనారిటీలకు చోటు దక్కకపోవడం శోచనీయమని సోమవారం బాల్కొండ మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎంఏ షాహిద్ విచారం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్లో మైనారిటీలకు తప్పనిసరిగా ప్రాతినిధ్యం ఉండేదని, తెలంగాణ సాధించుకున్నాక గత రెండు ప్రభుత్వాల్లో మైనారిటీలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉండేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు.




# యువతి అదృశ్యం పోలీసుల దర్యాప్తు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

కిసాన్ నగర్ గ్రామానికి చెందిన ఇషా పంకజ్ పటేల్( 20) కులం పటేల్, వృత్తి: డిగ్రీ స్టూడెంట్. ఈనెల 7న ఉదయం సుమారు 10 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని, తండ్రి పంకజ్ పటేల్ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లుగా ఎస్సై బి. నరేష్, సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మాయి ఆచూకీ తెలిస్తే, ఎస్సై బాల్కొండ సెల్ నెంబర్ 8712659860 నెంబర్ కు సంప్రదించగలరు.



# ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించండి

## -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో

జూన్ 09.

ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి దరఖాస్తులో పేర్కొన్న అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, వాస్తవ స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో శానిటేషన్ చర్యలు నిర్లక్ష్యం కాకుండా నిర్వహించాలని సూచించారు. స్కూల్లు, హాస్టళ్ళు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు



ఎరువులు, విత్తనాల సరఫరాలో ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్ష చేసి, పనుల్లో వేగం తీసుకురావాలని సూచించారు. ప్రజల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్క శాఖ సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగం విద్యార్థులకు ప్రతిభ పురస్కారం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి దేవరకద్ర

మహబూబ్ నగర్ జిల్లా.

దేవరకద్ర నియోజకవర్గంబేడ బుడగ జంగం కులానికి చెందిన 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బేడబుడగ జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ శాంతిచక్ర హాల్లో నిర్వహించిన ప్రతిభ పురస్కారాల కార్యక్రమంలో ముఖ్య అతిథులు చేతుల మీదగా దేవరకద్ర మండలం జీనుగురాల గ్రామానికి వాసి సిరిగిరి హేమకాంత్ పుష్పలీల 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన సందర్భంగా శాలువాతో సన్మానించి, ప్రతిభ పురస్కార అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. సుదూర ప్రాంతాల నుంచి విద్యార్థులు తల్లి దండ్రులతో కలిసి కార్యక్రమానికి హాజరై వారి ప్రతిభ పురస్కారాన్ని మేధావులు, విద్యావంతులు మోటి వేషన్ స్పీకర్స్ చేతుల మీదుగా అవార్డును అందుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉస్మానియా యూనివర్సిటీ ప్రిన్సిపల్ ఆచార్య చింతకింది ఖాసిం, మాజీ




ఐడీఏఎస్ అధికారి పీఎస్ఎన్ మూర్తి, బేడ బుడగ జంగం జాతిపిత డాక్టర్ ఎన్.ఆర్. వెంకటేశం, బేడ బుడగ జంగం ఆణిముత్యం డిఎస్పి మదనం గంగాధర్, మోటివేషనల్ స్పీకర్ సిద్ధ ఆర్ వెంకట్, సినీ హీరో నవీన్ రాజ్, బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సిరిగిరి మన్యం, జాతీయ అధ్యక్షులు కోడిగంటి నరసింహ, రాష్ట్ర అధ్యక్షులు కడమంచి సహదేవ్, ఆల్ ఇండియా బి బి జే ఉపాధ్యక్షులు తూర్పాటి పాండు, ముఖ్య అతిథులుగా పాల్గొని అద్భుతమైన సందేశంతో విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్

జక్రాన్ పల్లి మండలం మనోహరాబాద్ గ్రామంలో సోమవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు సమావేశం జరిపారు. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ సలహా కమిటీ సభ్యులు కోటపాటి నరసింహం నాయుడు మాట్లాడుతూ రైతులు ఆధునిక పద్ధతులు, అధిక దిగుబడి సాధించడానికి కావాల్సిన నైపుణ్యాలు తెలుసు తెలుసుకోవాలని, తమ సందేహాల నివృత్తికి స్వయంగా శాస్త్రవేత్తలను గ్రామాలకి పంపి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో రుద్రూర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు విజయ్ కుమార్, డా.యం. శ్వేత, మండల వ్యవసాయ అధికారిని దేవకి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గోర్త రాజేందర్, స్థానిక ఏప్పీవో అధ్యక్షులు పాట్కూరి తిరుపతి రెడ్డి, ఎస్.రుక్మాజి లు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి సంతానం తెలిపిన సునీల్ కుమార్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ పిట్ల మీనా రోడ్డు ప్రమాదంలో మరణించగా, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్, ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# స్కూళ్లు తెరిచే వేళ... నిర్లక్ష్యం వీడాలి!

మరో రెండు రోజుల్లో పాఠశాలలు తెరవబోతున్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే అన్నట్లుగా పరిస్థితి ఉంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మాత్రం ఎప్పటి లాగేనే ఇప్పటికే ఫిజులు వసేలు చేసేసుకున్నాయి.లక్షల్లో ఫీజలలో విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. తల్లిదండ్రులు ఆందోలనలు గాలిలో కలిసి పోయాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పాలకుల ప్రైవేట్ ఫీజుల దోపిడీని కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయి. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా.. ఆచరణలో మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా విద్యారంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తుతున్నా పట్టించుకోవడం లేదు. ఫీజుల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. బిఆర్ఎస్ హయాంలో తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక ప్రకటించినా ఎందుకనో అది పట్టాలకెక్కలేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రభుత్వాలు మారి రేవంత్ రెడ్డి, చంద్రబాబులు అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఎక్కడి గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో టెన్త్ మూల్యాంకనంలో అనేక అవకతవకలు బయటపడ్డాయి. దీనిని బయటకు పెద్దగా పొక్కకుండా మేనేజ్ చేశారు. ఇలా విద్ఆయరంగంలో అవతకవలు మొదలు, ఫీజుల మోత, సౌకర్యాల విషయంలో ప్రభుత్వాలు పెద్దగా దృష్టి సారించడం లేదు. ఇకపోతే పరీక్షల్లో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై హైదరాబాద్‌లో ఏటా తల్లిదండ్రులు ఆందోళన చేసిన ఫలితం కానరాలేదు. ఏటా ఇది జరుగుతూనే ఉంది. అయినా ఫీజుల దోపిడీ పెరగుతోందే తప్ప ఆగడం లేదు. లెక్కాపత్రం లేకుండా వసూలు చేస్తున్న మొత్తాలతో మధ్యతరగతి ప్రజలు కుదేలవు తున్నారు. నిజానికి తెలంగాణలో కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తానని ఆనటి సిఎం కెసిఆర్ పలుమార్లు ప్రకటించారు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యా విధానంలో చదవాలన్న ఆకాంక్షను ప్రకటించారు. కులరహిత హాస్టళ్లు ఉండకూడదని కూడా చెప్పారు. ఇలా కబుర్లు చెప్పి,ప్రజలను నమమించి బురిడీ కొట్టించారు. నిజానికి కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. స్కూళ్లను ఇంటిగ్రేడ్ చేస్తామని, కులరహిత హాస్టళ్లు తొలగిస్తామని చెప్పినా..కార్యరూపం దాల్చడం లేదు. కొత్తగా గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, కులాలా వారీగా అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల విద్యారంతంలో సంస్కరణలు అటకెక్కించారనే భావించాలి. ఎపిలో సర్కార్ స్కూళ్లను బాగుచేస్‌ఆమని, విద్యాదీవెనతతో కిట్లు ఇస్తున్నామని చెప్పారు. ఇకపోతే హైదరాబాద్, తదితర పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్సహించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలులేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అందుకే అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి.పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు కల్పించాలి. దాని వల్లనే కార్పోరేట్ విద్యాసంస్థల పెత్తనాన్ని అడ్డుకోవచ్చు. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం ద్వారా భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే గలిగేలా చేయాలి. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోత్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాల కారణంగా క్రీడారంగం వెనకబడింది. విద్యాసంస్థలు సైతం వీటిని ప్రోత్సహిం చడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, ఎయిడెడ్ సంస్థల్లో క్రీడాంశాలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు రిజర్వేషన్ సౌకర్యం వర్తించే విధంగా చూడాలి. ఈ క్రమంలో పాఠశాలలను బలోపేతం చేసి, ప్రైవేట్ ఫీజుల దోపిడీని అరికట్టేలా కఠినచర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రైవేట్ పెత్తనం పోగలదు. విద్యారంగం పురోగతికి ఇదే తక్షణ అవసరమని ప్రభుత్వాలు గుర్తించాలి.

# దేశ భక్తి భావాన్ని పెంచే ప్రతిజ్ఞ



సమయజ్యోతి ప్రత్యేకం తెలుగు దినపత్రిక

ప్రతీ ఒక్కరిలో దేశం పట్ల అభిమానాన్ని పెంచే ప్రతిజ్ఞ అందరిలో స్ఫూర్తి కలుగిస్తుంది పైడిమర్రి వెంకటసుబ్బారావు జూన్ 10 1916 లో జన్మించారు వీరు నల్గొండ జిల్లా, అన్నెపర్తికి చెందిన రచయిత, బహుభాషావేత్త. భారత జాతీయ ప్రతిజ్ఞ (భారతదేశం నా మాతృభూమి...) రచయిత.పైడిమర్రి సుబ్బారావుపైడిమర్రి రాంబాయమ్మ, వెంకవూటామయ్య దంపతులకు నల్లగొండ కేంద్రానికి అతి సమీపంలో ఉండే అన్నెపర్తిలో జన్మించారు. విద్యాభ్యాసం మొత్తం అన్నెపర్తి, నల్లగొండలోనే సాగింది. తెలుగు, సంస్కృతం, హిందీ, ఇంగ్లీష్, అరబిక్ భాషల్లో నిష్ణాతులు.హైదరాబాద్ రాష్ట్రంలోనే ట్రెజరీ విభాగంలో ప్రభుత్వోద్యోగం సంపాదించారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక ఖమ్మం, నిజామాబాద్, నెల్లూరు, విశాఖపట్నం, నల్లగొండ జిల్లాల్లో పనిచేశారు.ఆయన 1962 లో విశాఖపట్నం ట్రెజరీ అధికారిగా ఉన్నపుడు ఈ ప్రతిజ్ఞ తయారు చేశాడు.భారత్-చైనా యుద్ధం జరుగుతున్న సమయమది. ఆ యుద్ధం పూర్తయిన తర్వాత చైనా ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. తమ దేశ ప్రజల్లో ప్రాథమిక దశ నుంచే దేశభక్తి భావం నూరిపోయాలని..! ఆ మేరకు ప్రత్యేకంగా కొన్ని దేశభక్తి గేయాలను రాయించి, పాఠశాల విద్యార్థులతో చదివించడం మొదలుపెట్టింది.అప్పటికే విదేశీ భాషల్లో ప్రావీణ్యం ఉన్న పైడిమర్రి ఈ విషయం గుర్తించాడు. మన దేశ విద్యార్థుల్లోనూ దేశభక్తిని పెంపొందించడానికి గేయాలుంటే బాగుంటుందని భావించాడు. పలు రచనలు చేసిన అనుభవంతో ఆ ఆలోచనకు రూపమివ్వడం మొదలుపెట్టాడు. ప్రతిజ్ఞకు పదాలు కూర్చాడు. విశాఖ సాహితీ మిత్రుడు తెన్నేటి విశ్వనాథంతో చర్చించాడు. 'వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలము' అన్న వాక్యాన్ని అదనంగా చేర్చాడు. అంతాబాగానే ఉంది కానీ, దాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. పాఠ్యపుస్తకాల్లో చేర్చడం ఎలా అని ఆలోచించారు అప్పుడు కాసు బ్రహ్మానందడ్డి ప్రభుత్వం. అప్పటి విద్యాశాఖ మంత్రి విజయనగరం రాజాగా పేరుగాంచిన పీవీజీ రాజు. ఆయన సాహితీవేత్త కావడం వారికి కలిసొచ్చింది. తేన్నేటి సాయంతో ప్రతిజ్ఞను పీవీజీ రాజు దృష్టికి తీసుకెళ్లాడు. దాని విలువను, అవసరాన్ని వివరించి ఓ ప్రతిని అందజేశారు. 1964లో బెంగుళూరులో ప్రముఖ న్యాయనిపుణుడు మహ్మద్ కరీం చాగ్లా అధ్యక్షతన కేంద్రీయ విద్యా సలహామండలి సమావేశం జరిపినపుడు జాతీయ ప్రతిజ్ఞగా స్వీకరించారు. తరువాత దీన్ని అన్ని భాషల్లోకి అనువాదం చేయించి 1965 జనవరి 26 నుంచి దేశమంతటా చదువుతున్నారు.పైడిమర్రి రాసిన ప్రతిజ్ఞలో కాలానుగుణంగా కొన్ని స్వల్ప మార్పులు మాత్రం జరిగాయి. గ్రాంథికంలో కొన్ని పదాల స్థానంలో వాడుక భాష వాడారు. ఇతర భాషల్లోకి అనువదించి 1963 నుంచి దేశ ప్రతిజ్ఞగా అమలులోకి వచ్చింది.భారతదేశం నా మాతృభూమి.భారతీయులందరూ నా సహోదరులు.నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నానుసుసంపన్నమైన, బహువిధమైన నాదేశ వారసత్వసంపద నాకు గర్వకారణం.దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్నీ గౌరవిస్తాను.ప్రతివారితోను మర్యాదగా నడచుకొంటాను. జంతువుల పట్ల దయతో ఉంటానునా దేశం పట్ల, నా ప్రజల పట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికిభారతదేశము నా మాతృభూమి.భారతీయులందరు నా సహోదరులు.నేను నా దేశమును ప్రేమించుచున్నాను.సుసంపన్నమైన, బహువిధమైన నాదేశ వారసత్వసంపద నాకు గర్వకారణము.దీనికి అర్హుడనగుటకై సర్వదా నేను కృషి చేయుదును.నా తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలందరిని గౌరవింతును.ప్రతివారితోను మర్యాదగా నడచుకొందును.నా దేశముపట్లను, నా ప్రజలపట్లను సేవానిరతి కలిగియుందునని ప్రతిజ్ఞ చేయుచున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందమునకు మూలము.ప్రతీ రోజు ప్రతిజ్ఞ చదువుదాం దేశం పట్ల అభిమానాన్ని చాటుదాం

**కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి**

**జూన్ 10 వెంకట్ సుబ్బారావు జయంతి సందర్భంగా**

# కోడెలను వ్యవసాయ అవసరాలకే వినియోగించా – కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

గోశాలలో పంపిణీ చేసే కోడెలను వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు.
సోమవారం సాయంత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో దరఖాస్తు చేసుకున్న రైతులకు 100 జతల కోడెలను 200 జీవాలను అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కోడెల స్థితిగతులపై



ఆరా తీస్తారని తెలిపారు. కోడెలను పొందిన రైతులు వాటి సంరక్షణ బాధ్యతను పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈవో వినోద్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం పశు వైద్యాధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించండి మున్సిపల్ -కమిషనర్ శశిధర్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పట్టణ ప్రజల సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శశిధర్ అన్నారు. ఈ సందర్భంగా సమయ జ్యోతి న్యూస్ ప్రతినిధి తో మాట్లాడుతూ పట్టణంలో ఇంటి పన్నులు, నల్లా బిల్లులు, సకాలంలో చెల్లించాలని కోరారు.పట్టణంలోని వివిధ వార్డులలో నూతనంగా ఇంటి నిర్మాణాలు చేపట్టే వారు అనుమతులు తీసికోవాలని కోరారు. పట్టణంలో పారిశుద్ధ్యం, వీధిలైట్లు వంటి సమస్యలు ఏమైనా ఉంటే అట్టి సమస్యలను నా దృష్టికి తీసుకురావాలని కోరారు.పట్టణ ప్రజలు ఇంటింటికి రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మోహిని కుంట గ్రామంతో పాటు పలు గ్రామాల్లో సోమవారము ఎంపీడీవో బీర్ల బీరయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మార్కౌట్, భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేరగు యాదగిరి గౌడ్, ఉచ్చుడి బాల్రెడ్డి, ఆంజనేయులు, లబ్ధిదారులు కార్యకర్తల పాల్గొన్నారు.



# మావోయిస్టు మైలారపు ఆడేళ్లు అంతఃక్రియల్లో పాల్గొన్న

## -బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

సమయజ్యోతి న్యూస్ జూన్ 9 బజార్ హత్నూర్ బోథ్

బోథ్ మండలంలోని పొచ్చర గ్రామానికి చెందిన మావోయిస్టు మైలారపు ఆడేళ్లు ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం ఎన్ కౌంటర్ లో మృతి చెందారు. వారి అంతఃక్రియలు వారి స్వగ్రామం పొచ్చరలో నిర్వహించగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అంతఃక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతఃక్రియలకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ ఆపరేషన్ ఖగార్ పేరుతో అమాయక బహుజనులను పొట్టనపెట్టుకోవడం సరికాదని వారితో చర్చలు జరిపి వారి డిమాండ్లను



పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆడేళ్లు కుటుంబానికి ప్రభుత్వం తరపున సహాయం అందేలా నియోజకవర్గ ఎమ్మెల్యే గా కొట్లాడి సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. వీరి వెంట మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి తో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

## ఎమ్మెల్యే జీఎంఆర్

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

నిరుపేదలకు కార్పోరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు పట్టణాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు మంజూరైన 19 లక్షల 85 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ సీనియర్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి షేక్ హుస్సేన్ ప్రమోద్ గౌడ్ మురళి తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

## చిట్టెం రామ్మోహన్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత మండల కేంద్రానికి చెందిన లత చిన్న బాలరాజు దంపతుల కుమారుడు ఎస్ సంపత్ కుమార్ జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ ఫలితాల్లో ఆల్ ఇండియా ఎస్సీ రిజర్వుడు కేటగిరిలో 412 ర్యాంకు సాధించాడు. బాలరాజు కూతురు ఎస్. సమత 10వ, తరగతిలో 555 మార్కులు సాధించిన అన్నా చెల్లెలును మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు పేదరికం అడ్డుగా మారకూడదని అన్నారు. ధనం ఎంత ఉన్న అది కాస్త కాలక్రమేనంగా కరిగిపోతుందని అన్నారు. జ్ఞానం అనేది చెరగని తరగని సంపద అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అక్కల నరసింహులు



గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎం. నరేష్ రెడ్డి,వి. నాగభూషణ్ గౌడ్, శన్వాజ్ ఖాన్, షంషీర్, మాజీ సర్పంచ్ ఎల్. గోపాల్ నాయక్, తోకలి రమేష్, రియాజ్ అలీ, తిరుమల జగన్నాథం, విజయ్ కుమార్ లామినేషన్, ఎస్.పెద్ద బాలరాజ్,ఎస్. ఎస్. జాన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అమరచింత లో ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ -తిరంగా ర్యాలీ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత మండల కేంద్రంలో సోమవారం సాయంత్రంఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా దేశ రక్షణ త్రివిధ దళాధికారులకు సంఘీభావంగా దేశ రక్షణ దళాలకు స్ఫూర్తి దాయకం కల్పించడానికి తిరంగా యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి తిరంగా యాత్ర కార్యక్రమం లో స్వచ్ఛందంగా త్రివిధదళాలకు సంఘీభావంగా దేశ రక్షణలో భాగా స్వామ్యం అయినా రక్షణ దళాలకు స్ఫూర్తి దాయకం కల్పించడానికి ఈ తిరంగ యాత్రలో మనమంత దేశ పౌరులుగా భాగా స్వాములు ఐదాం.రండి కదలిరండి భారత తిరంగ పతాకంతో తిరంగయాత్ర లో పాల్గొని భారతీయత తత్వాన్ని చాటి చెప్పారు. జై జవాన్! జై జైహింద్, జై భారత్ నినాదం తో సాగిన ఈ ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ తిరంగ యాత్ర ర్యాలీ విజయవంతమైంది.ఈ కార్యక్రమంలో అనేక మంది స్వచ్ఛందంగా పాల్గొన్నారు.




# అనాథ శవానికి అంత్య క్రియలు



సమయజ్యోతి న్యూస్ ప్రతినిది ఆదిలాబాద్

సోమవారం రోజున అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో సూరం రాజేశ్వరి భర్త లింగమూర్తి వయస్సు 50 సంవత్సరములు. కులం . పద్మశాలి. వృత్తి . గృహిణి నివాసము. రామకృష్ణాపురం భగత్ సింగ్ నగర్ కాలనీ జిల్లా మంచిర్యాల్ అను మహిళా తేదీ 31. రోజున అనారోగ్య కారణంగా అదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో అడ్మిట్ అయినారు గత పది రోజుల నుండి చికిత్స పొందుతూ ఈ రోజున తేదీ 09 సోమవారం రోజున సాయంత్రం 18:30 నిమిషాలకు అనారోగ్య కారణంగా చనిపోయినది వారికి ఇక్కడ బంధువులు ఎవరు లేనందున అంత్యక్రియలు చేయటానికి ఎవరు ముందుకు రానందును పేరిమల సరిత ఏ డి పి ప్లస్, నెట్ వర్క్ ప్రెసిడెంట్ అలాగే మానవసేవే మాధవసేవ సమితి అదిలాబాద్ బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ కి సమాచారం అందించగా ఈ రోజున అదిలాబాద్ తిరుపేల్లి స్మశాన వాటికలో అంతక్రియలు నిర్వహించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో మానవసేవే మాధవ సేవ సమితి సభ్యులు శ్రీపద్వార్ శ్రీనివాస్ చౌహన్ శశికళ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిందం దేవిదాస్ అదిలాబాదు ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ జాదవ్ శ్రావణ్ నాయక్ న్యాయవాది ,నైతం శుక్లాల్ మరియుబెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, పెరుమాండ్ల,సరిత , సోషల్ వర్కర్ ఉమా, రమ సాయినాథ్,పాల్గొన్నారు

# అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్లో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించి, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణిలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి, ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# బీఆర్కే భవన్ వద్ద

## నిరసన తెలిపిన నాయకులు

## -కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

సోమవారం బీఆర్కే భవన్ వద్ద పటాన్చెరు నియోజక వర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి నిరసన తెలిపినట్లు నియోజక వర్గ కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి తెలియ చేశారు కాళేశ్వరం ప్రాజెక్టు పై విచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు సోమవారం మాజీ మంత్రి హరీష్ రావు హాజరై విచారణ ను ఎదుర్కొనే సందర్భంగా హరీష్ రావు ను కలిసి బీఆర్కే భవన్ ముందు పటాన్చెరు నియోజకవర్గం ముఖ్యనేతలతో కలిసి తమ నిరసనను తెలియ చేసినట్లు ఆదర్శ్ రెడ్డి పేర్కొన్నారు కాళేశ్వరం ను రాజకీయ ప్రత్యర్థులపై ప్రతీకారంగా ప్రభుత్వం వాడుకుంటుందని ఆయన ఆరోపించారు తెలంగాణా రాష్ట్ర అభివృద్ధికి కాళేశ్వరం ప్రాజెక్ట్ ఒక నిదర్శనమని దీనిని రాజకీయ లబ్ది కోసం తప్పుదోవ పట్టించరాదని వారు డిమాండ్ చేశారు ఈ నిరసనలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తెల్లపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి జిన్నారం మండల మాజీ జెడ్పి టీసీ కొలను బాల్ రెడ్డి రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య బీఆర్ఎస్ యువ నాయకులు పృథ్వీరాజ్ భారతి నగర్ డివిజన్ అధ్యక్షులు బూన్ జగన్నాథ రెడ్డి వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు భవిష్యత్తులో కూడా ప్రజాస్వామ్య మార్గాల్లో తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు




# మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా చర్యలు

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్




మహిళలను కోటిశ్వరులు చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. సోమవారం ఆయన, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించడం పై మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో పాల్గొన్నారు.యాసంగి ధాన్యం కొనుగోలు సీజన్ నందు జిల్లాలో మహిళా సంఘాలకు 190 కోనుగోలు కేంద్రాల బాధ్యతలను కలెక్టర్ అప్పగించడంతో రికార్డు స్థాయిలో 470 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశారు. మహిళా సంఘాలకు లాభం చేకూర్చేలా ధాన్యం కొనుగోలు బాధ్యతలు అప్పగించిన కలెక్టర్ కు మహిళా సంఘాల సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ ముందుగా జిల్లా కలెక్టర్ ను మహిళా సంఘాల సభ్యులు శాలువా, మొమెంటో తో సన్మానించారు.అనంతరం విజయవంతంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించిన మహిళా సంఘాల సభ్యులను కలెక్టర్ అభినందించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ గతంలో 42 కొనుగోలు కేంద్రాల మాత్రమే మహిళా సంఘాల నిర్వహించేవారని, తాను కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత యాసంగి కోనుగోలు సీజన్ నందు అత్యధికంగా 190 కోనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని, చాలా మంది అంచనాలకు విరుద్ధంగా మహిళా సంఘాల విజయవంతంగా యాసంగి కొనుగోలు ప్రక్రియ చేపట్టారని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాలకు అప్పగించామని కలెక్టర్ అన్నారు. యాసంగి సీజన్ లో మహిళలకు దాదాపు 7 కోట్ల రూపాయల కార్పస్ ఫండ్ వచ్చిందని, ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాబోయే ధాన్యం కొనుగోలు సీజన్ నందు మహిళా సంఘాలకు 220 కంటే ఎక్కువ కోనుగోలు కేంద్రాల అప్పగిస్తామని అన్నారు. రవాణా, హామాలీ సమస్య పరిష్కారం కోసం మహిళలు ముందస్తుగా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. యాసంగి సీజన్ నందు మహిళా సంఘాలతో ఎటువంటి సమస్య రాలేదని, భవిష్యత్తులో కూడా ఇదే పని తీరు కోనసాగించాలని కలెక్టర్ సూచించారు. మహిళలకు విత్తనాలు, ఎరువుల లైసెన్స్ కూడా అందిస్తామని, ప్రతి మండలంలో కనీసం 2 విత్తనాలు ఎరువులు షాపులను మహిళలకు కేటాయించాలని లక్ష్యంతో ఉన్నామని, మహిళా సంఘంలో అర్హులై ఉండి ఎవరికైనా ఆసక్తి ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎరువుల, విత్తనాల విక్రయంతో మహిళా సంఘాలకు మంచి లాభం వస్తుందని అన్నారు.లిమహిళా సంఘాల సభ్యులు మాట్లాడుతూ,లి గతంలో ఎన్నడూ లేని విధంగా 192 ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు కేటాయించడం వల్ల అధికంగా కమిషన్ లభించిందని, జిల్లా కలెక్టర్ తమ పై పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ విజయవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసామని అన్నారు. మహిళా సంఘాలపై నమ్మకంతో 190 కొనుగోలు కేంద్రాలు కేటాయించినందుకు కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వివిధ సమస్యల పై కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు సౌకర్యార్థం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద కలెక్టరేట్ లో శ్రీ రాజ రాజేశ్వర మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన జిరాక్స్ సెంటర్ ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. శేషాద్రి, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ రజిత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలి బేగం, అదనపు డి.ఆర్.డి.ఓ. శ్రీనివాస్, సంబంధిత అధికారులు , సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

## -మంత్రి సీతక్క వీసీ ద్వారా కలెక్టర్లతో సమావేశం

సమయజ్యోతి న్యూసముస్తాబాద్

తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళా సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి మంత్రి సీతక్క, సి.ఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూకోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాల్లో మహిళా సంఘాలకు పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లుగా తెలిపారు.నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని ఈ మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో చేర్పించాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు.లిసీ.ఎస్ కె.రామ కృష్ణా రావు మాట్లాడుతూ,లి ప్రస్తుతం రాష్ట్రంలో బడి బాట కార్యక్రమం నడుస్తుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలో తీసుకోవాల్సిన చర్యలు సంపూర్ణంగా చేపట్టాలని అన్నారు. విద్యార్థుల మీద, ఉపాధ్యాయుల జీతాలు పట్ల, పాఠశాలల మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, సంపూర్ణంగా వినియోగం లోకి రావాలని అన్నారు. 100 శాతం పిల్లలు బడులలో ఎన్ రొల్మెంట్ కల్గి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు. 10వ తరగతి పూర్తిగా సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని సీ.ఎస్ సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏ.ఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన రోల్మెంట్ గురించి చర్చించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థుల చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగు పర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీ.ఎస్ ఆదేశించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలని పెట్టుకున్న లక్ష్యం నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీ.ఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ




వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళల చే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. 110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్ స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు. నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని, అదే విధంగా అన్ని జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు డిఆర్డిఓ శేషాద్రి డిడబ్ల్యుఓ లక్ష్మీ రాజం, జిల్లా విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మేఘాలయ హనీమూన్ కేసులో ట్విస్ట్

## భర్త రఘువంశీ హత్యకు భార్యనే కుట్ర - భార్య సోనమ్‌ను యూపిలో అరెస్ట్ చేసిన పోలీసులు

**న్యూఢిల్లీ,జూన్9(సమయజ్యోతి):**

భార్యతో కలిసి హనీమూన్ కు వచ్చిన ఇండోర్ వ్యక్తి మేఘాలయలో దారుణ హత్యకు గురైన ఘటనలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. భార్యనే భర్త హత్యకు కుట్ర పన్నారనే ఆరోపణలపై ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని గాజీపూర్‌లో అతని భార్యను అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి మరో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. మేఘాలయ డీజీపీ ఇదాషిషా నోంగ్‌రాంగ్ మాట్లాడుతూ.. 28 ఏళ్ల రాజా రఘువంశీ హత్యకు భార్య సోనమ్ హనీమూన్ సమయంలో హంతకులను నియమించుకుని కుట్ర పన్నారని తెలిపారు. ఇటీ-వల వివాహం చేసుకున్న ఈ జంట మే నెలలో మేఘాలయకు చేరుకుని అక్కడి అందమైన ప్రదేశాలను సందర్శించారు. వారు చివరిసారిగా మే 23న సోహ్రా ప్రాంతంలో కనిపించారు. తర్వాత వారు కనిపించకుండా పోయినట్లు- వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో జూన్ 2న చిరపుంజి సమీపంలోని సోహ్రారిమ్ వద్ద ఉన్న లోయలో రాజా రఘువంశీ మృతదేహం కనుగొన్నారు. ఆ జంట అదృశ్యమైన రోజున మరో ముగ్గురు వ్యక్తులతో కనిపించారని స్థానిక టూరిస్ట్ గైడ్ పోలీసులకు చెప్పాడు. తర్వాత 17 రోజులుగా కనిపించకుండా పోయిన సోనమ్ ను ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీ పూర్‌లోని రోడ్డు పక్కన ఉన్న ఓ తినుబండారంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రజా హత్య కేసులో ఏం జరిగిందనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. మేఘాలయలో ఇండోర్ జంట అదృశ్యం కేసులో భార్యను ఉత్తర్‌ప్రదేశ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాంతో ఈ కేసు కీలకమలుపు తిరిగింది. కాంట్రాక్ట్ కిల్లర్లకు సుపారీ ఇచ్చి భర్త రాజా రఘువంశీని సోనమ్ చంపించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. అయితే తన కుమార్తె అమాయకురాలిని ఆమె తండ్రి దేవీసింగ్ పేర్కొన్నారు. నా కుమార్తెకు ఏ పాపం తెలియదు. నా బిడ్డపై నాకు పూర్తి నమ్మకం ఉంది. ఆమె అలా చేసి ఉండదు. ఇరుకుటుంబాల సమ్మతితోనే వారి పెళ్లి జరిగింది. గాజీపుర్‌లోని రోడ్డుపక్కన ఒక హోటల్ వద్దకు ఆమె చేరుకుంది. అప్పుడు ఏడుస్తూనే ఉంది. అక్కడినుంచి ఫోన్ చేసి, తన లొకేషన్ చెప్పింది. పోలీసులు అక్కడికి వెళ్లి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఇంతవరకు నేను నా కుమార్తెతో మాట్లాడ లేదు. ఆమె అలా ఎందుకు చేస్తుంది. మేఘాలయ పోలీసులు అబద్ధం చెప్తున్నారు. నా కుమార్తె తనంతటతానుగానే గాజీపుర్‌కు వచ్చింది. ఆమెను మేఘాలయలో అరెస్టు చేయలేదు. ఈ కేసులో సీబీఐ దర్యాప్తు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నానని వాపోయారు. ఇన్ని రోజులకు తన కుమార్తె ప్రాణాలతో బయటపడినందుకు సోనమ్ తల్లి ఊపిరి పీల్చుకున్నారు. అయితే అల్లుడి హత్య వెనక ఎవరున్నారో తెలుసుకోవాలని అను కుంటున్నామని అన్నారు. రాజా రఘువంశీ కుటుంబం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరగ్గా.. 20న హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయకు వెళ్లారు. అయితే, ఈ జంట మే 22న ఓ ద్విచక్ర వాహనాన్ని అద్దెకు తీసుకొని మౌలాకియాత్ అనే గ్రామానికి చేరుకున్నట్లు- మేఘాలయ అధికారులు తెలిపారు. అక్కడే వారి ఆచూకీ గల్లంతు కాగా.. 11 రోజులకు రఘువంశీ మృతదేహం బయటపడింది. తాజాగా సోనమ్ ఉత్తరప్రదేశ్‌లోని గాజీపుర్‌లో పోలీసుల ఎదుట లొంగిపోయింది. ఆమెకు సహకరించిన మరో ముగ్గురిని కూడా అరెస్టు చేసినట్లు- తెలిపారు. రఘువంశీని చంపేందుకు అతడి భార్య సోనమ్ తమకు సుపారీ ఇచ్చినట్లు- నిందితులు విచారణలో వెల్లడించారు. ఆమెకు రాజ్‌కుశ్వాహ్ అనే వ్యక్తితో సంబంధం ఉందని, దాంతో ఆమె తన భర్త హత్యకు కుట్ర పన్నిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. సోనమ్ మాకు కాల్ చేసింది. మా సమాచారంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసు కున్నారు. ఆమె చాలా భయపడి పోయింది. సోనమ్ లొకేషన్ ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉంది. మధ్యప్రదేశ్‌లో ఇతర అనుమానితుల్ని అరెస్టు చేశారు. ఇక్కడ చాలా తేడా కనిపిస్తోంది. ఆమె చెప్పిన తర్వాతే ఏం జరిగిందనే దాన్ని మేం నమ్ముతాం అని మృతుడి సోదరుడు విపిన్ మీడియాకు వెల్లడించారు.

# కేసీఆర్ పాలనలో సంక్షేమానికి పెద్దపీట

## అభివృద్ధి, సంక్షేమం జోడుగుర్రాల్లా పరుగులు

### ఇప్పుడు అంతా తారుమారు: వేముల

**నిజామాబాద్,జూన్9(సమయజ్యోతి):**



బిఆర్ఎస్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగం అని మాజీమంత్రివేము ప్రశాంతరెడ్డి అన్నారు. అభివృద్ధి, సంక్షేమం జోడుగుర్రాల్లా పరుగులు తీసాయని అన్నారు. తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా అమలయి ఉంటే ఇవాళ దేశం దశ మారేదన్నారు. కాంగ్రెస్ పాలనలో ఇప్పుడు అన్నీ పోయాయని, మళ్లీ పాతరోజులు వచ్చాయని మండిపడ్డారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి సురక్షిత మంచి నీళ్లు వచ్చేలా చేశామని, దానిని కూడా సక్రమంగా ముందుకు తీసుకుని వెల్లడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం అయ్యిందని అన్నారు.కేసీఆర్ పాలనలో వృద్ధులు, వికలాంగులకు ఆత్మగౌరవం పెంచారని తెలిపారు. గాంధీ భవన్‌లో కూర్చుంటే కాంగ్రెస్ వాళ్లకు అర్థంకాదని, ఊర్లోకి వచ్చి అవ్వ, తాతలను అడిగితే తెలుస్తుందన్నారు. బీడీ కార్మికులకు ఏ రాష్ట్రంలోనైనా పెన్షన్ ఇచ్చారా అని ప్రశ్నించారు. కేసీఆర్ సంపద పెంచి పేదలకు పంచారని చెప్పారు. పెద్ద కొడుకులా వృద్ధులకు పెన్షన్లు అందించారని చెప్పారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పేదింట్లో వెలుగులు నిండాయన్నారు. అన్ని కులాలకు సంక్షేమ భవనాలు నిర్మించారని చెప్పారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం పోటీ ఏర్పడిందన్నారు. కెసిఆర్ తొమ్మిదేండ్లలో 21 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారని తెలిపారు. వైద్య కళాశాలలు తెచ్చామని బీజేపీ నాయకులు అబద్దాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ నాయకుల తీరు సొమ్ము ఒకడిది.. సోకు మరొకడిది అన్నట్లు ఉందని విమర్శించారు. బండి సంజయ్ కరీంనగర్‌కు మెడికల్ కాలేజీ తెచ్చాడా అని ప్రశ్నించారు. అబద్దాల బీజేపీ నాయకులు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. చిత్తశుద్ధి ఉంటే విభజన హామీలను అమలు చేయాలన్నారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ పెట్టాలని వెల్లడించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులవి నరం లేని నాలుకలని విమర్శించారు.

# కనిపించని శక్తి దేవుడు ! (ఆధ్యాత్మిక చింతన )

**తిరుమల,జూన్9(సమయజ్యోతి):**

దేవుడు విద్యుచ్ఛక్తి లాంటివాడు. విద్యుత్తును ఒకసారి చూపమని అడిగితే ఎవరూ చూపించలేరు. విశాల విశ్వంలో సంభవించే నిరంతర పరిణామాలకు కారణమవుతున్నది, మనిషి మేధ అందుకోలేకపోతున్న అజ్ఞాతశక్తి- ఒకటే. గాలిలోని ప్రాణవాయువు జీవి కళ్లకు కనపడనంత మాత్రాన లేకుండా పోదు. దాన్ని జీవశక్తిగా నమ్ముతున్నప్పుడు జీవులకు ప్రాణం పోస్తున్న ఆ శక్తిని దేవుడనడానికి అభ్యంతరం ఉండకూడదు.దేవుడు లేడనేవారి మనోభావనలను నిరసించి గాయపరచడాన్ని హైందవ సనాతన ధర్మం ఎన్నడూ ఆమోదించలేదు. ఉన్నాడని చెప్పేందుకు తార్కిక వాదనలను వినిపించింది. దేవుడంటే ఎవరేది చెప్పినా వినగల సహనం నేర్పించింది. చార్వాకుడి నాస్తిక వాదాన్ని కించపరచలేదు. ఋషులకిచ్చిన గౌరవమే ఆయనకు ఇచ్చింది.విశ్వమంతా నిండి ఉన్న చైతన్యమంతా దేవుడేనని, అతడు రూపగుణ విశేషాలుండని తనలోనే ఉన్న దివ్య చైతన్యమని, అందులో తానొక అణువులో అణుమాత్రమైనా కాని అంశమని వేదాంతం తెలుసుకొమ్మంటుంది. వేదాంతం అర్థమైతే... దేవుడంటే వెలుగని గ్రహించి- భౌతిక లోకంలో చీకట్లు తనను ఏ రూపంలో వేధిస్తున్నా మనిషి భయపడడు!

# కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

శాఖల పునర్వ్యవస్తీకరణ

కూడా చేపట్టే అవకాశం

అసమ్మతి రాగాన్ని అధిష్టానం

ముందుంచే యత్నం

అధిష్టానం పెద్దల

అనుమతి కోసం ఢిల్లీకి సిఎం

**హైదరాబాద్,జూన్9(సమయజ్యోతి):**

మంత్రివర్గ విస్తరణ చేసినా వారికి శాఖల కేటాయింపు కోసం మరోమారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దలను కలువనున్నారు. సొంతంగా శాఖల కేటాయింపు చేసుకునే స్వేచ్ఛ కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రులకు లేదు. అందుకే రాహుల్ బృందాన్ని కలిసి చర్చించాల్సి ఉంది. ఈ క్రమంలో కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్న మంత్రుల శాఖల కేటాయింపుపై ఆయన అధిష్టానంతో చర్చించనున్నట్లు సమాచారం. ఇందుకోసం సిఎం ఢిల్లీ పర్యటన అనివార్యం అయ్యింది. అలాగే పార్టీ కార్యవర్గ విస్తరణపై చర్చించనున్నట్లు తెలియవచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై భారీ బహిరంగ సభలు పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనికి సంబంధించి సభల తేదీలను ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనికితోడు మంత్రివర్గంలో చోటు కోసం యత్నించి విఫలం అయిన వారి నిరసనలపైనా చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చోటు దక్కించుకున్న ముగ్గురికి నేడో, రేపో శాఖలు కేటాయించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆదివారం పొద్దు పోయాక కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తారనే ప్రచారం సాగింది. సామాజిక మాధ్యమాల్లో వారికి ఏయే శాఖలు కేటాయిస్తారో కూడా ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం మాత్రం ఆయా మంత్రులకు శాఖల కేటాయింపుపై సోమవారం లేదా మంగళవారం ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలనే కొత్తవారికి ఇచ్చే చాన్స్ ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా ఎవరికీ కేటాయించని శాఖలు చాలా ఉన్నాయి. అవన్నీ కూడా సీఎం వద్దే ఉన్నాయి. వాటిలో విద్య, పురపాలక, హోం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్, కమర్షియల్ ట్యాక్స్, పశు సంవర్ధకశాఖ, న్యాయ, కార్మిక, మైన్స్ అండ్ జియాలజీ, క్రీడలు యువజన శాఖతో పాటు- మరికొన్ని శాఖలు సీఎం వద్దనే ఉన్నాయి. కాగా గడ్డం వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్లు- కాంగ్రెస్ సీనియర్ నేతల్లో చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి తొలిదశ మంత్రివర్గ కూర్పు సమయంలో శాఖల కేటాయింపుపై హైకమాండ్ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో శాఖల కేటాయింపుపై చర్చ ఊపందుకుంది. దీనిపై అధిష్ఠానంతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ చేరుకోనున్నారు. మంత్రుల శాఖల పునర్ వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో చర్చించనున్నారు. మంత్రుల శాఖల్లో పెద్ద మొత్తంలో మార్పులు, చేర్పులు జరగనున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ఆర్థిక, పౌర సరఫరాలశాఖ మంత్రుల మార్పుపై ఏఐసీసీ అధిష్ఠానంతో సీఎం చర్చించనున్నట్లు- తెలుస్తోంది. మున్సిపల్, విద్యాశాఖ, ఇతర శాఖల కేటాయింపుల పైనా చర్చించే అవకాశముంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కీలకమైన హోంశాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. శ్రీధర్‌బాబుకు ఐటీతోపాటు ఇతర శాఖలు కేటాయించే అవకాశముంది. ఇదిలావుంటే ఏడాదిన్నర తరవాత విస్తరణతో కొందరు అలక బూనారు. వారిని కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరజాన్ బుజ్జగించారు. రాష్ట్రంలో పది ఉమ్మడి జిల్లాలకు మంత్రివర్గంలో స్థానం లేకుండా పోయిందని ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి వాపోయారు. ఇప్పటివరకు స్థానం దక్కని ప్రతి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన జిల్లాలకే రెండు, మూడు మంత్రి పదవులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రానికే గుండెకాయలాంటి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను విస్మరించొద్దని, రాష్ట్ర జనాభాలో ఈ రెండు జిల్లాల్లోనే 47శాతం ఉన్నారని గుర్తుచేశారు. మంత్రిపదవి విషయంలో అధిష్ఠానం తన మొర వినలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మంత్రివర్గ విస్తరణ అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం మల్‌రెడ్డి నివాసానికి వచ్చి మంత్రి పదవి విషయంలో బుజ్జగించారు. మల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కార్యకర్తల డిమాండ్ మేరకే తాను మంత్రి పదవి అడుగుతున్నట్టు చెప్పా రు. కార్యకర్తలు లేకుండా తాము పనిచేయలేమని, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది తామేనని చెప్పారు. పార్టీ లైన్‌లోనే ఉండి పనిచేస్తానని తెలిపారు. అధిష్ఠానం పొరపాటు చేయవద్దని కోరినట్టు చెప్పారు. పార్టీలో కొత్తగా వచ్చినవారికి పదవులిస్తే ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలు బాధపడుతున్నారని తెలిపారు. అధిష్ఠానానికి తన గోడును చెప్పేందుకు అవకాశమివ్వాలని టీపీసీసీ అధ్యక్షుడిని కోరినట్టు తెలిపారు. మంత్రి పదవి విషయంలో రాహుల్‌గాంధీ ఏ నిర్ణయం తీసుకున్నా సమ్మతిస్తామని, పార్టీకి నష్టం జరుగుతున్నదని అధిష్ఠానం దృష్టికి తీసుకొచ్చినా దిద్దుబాటు చర్యలు తీసు కోవటం లేదని వాపోయారు. .

# తిరుమలలో కొనసాగుతున్న రద్దీ

**తిరుమల,జూన్9(సమయజ్యోతి):**

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వేసవి సెలవులు కదగ్గర పడడంతో భక్తులు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో వస్తున్నారు. ఆదివారం ఉదయం స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో అన్ని కంపార్ట్‌మెంట్స్ పూర్తిగా నిండిపోయి.. వెలుపల క్యూ లైన్‌లో వేచి ఉన్నారు. దీంతో శ్రీవారి సర్వదర్శనానికి 20 గంటల సమయం పడుతోంది. సోమవరం కూడా రద్దీ కొనసగింది. 88,257 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా.. 45,068 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.68 కోట్లు- అని టీటీడీ అధికారులు వెల్లడించారు. ఓవైపు వేసవి సెలవులు ముగింపుకు రావడం, మరోవైపు వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రతి రోజు వేలాది మంది భక్తులు తిరుమలకు వస్తున్నారు. మరో వారం రోజుల పాటు- భక్తుల రద్దీ కొనసాగే అవకాశం ఉందని టీటీడీ అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తులకు తగిన ఏర్పాట్లను టీ-టీ-డీ అరేంజ్ చేస్తోంది. ఇటీ-వల కాలంలో మెట్ల మార్గం, రోడ్డు మార్గాల్లో పులులు సంచరిస్తుండడంతో.. భక్తులు రక్షణ కోసం టీటీడీ, ఫారెస్ట్, పోలీసుల అధికారులు చర్యలు తీసుకుంటు-న్నారు.

# ముంబైలో ఘోర విషాదం

## పట్టాలు దాటుతుండా ఐదుగురు దుర్మరణం

**ముంబై,జూన్9(సమయజ్యోతి):**

రైలులో నుంచి జారీ పడి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం ముంబయి లోకల్ ట్రైన్ లో చోటు-చేసుకుంది. సోమవారం ముంబయి లోకల్ ట్రైన్‌లో ప్రయాణికులు కిక్కిరిసిపోవడంతో ఈ ఘటన జరిగినట్లు- తెలుస్తోంది. ముంబైలో రద్దీగా ఉన్న లోకల్ రైలు నుండి పడి ఐదుగురు ప్రయాణికులు మరణించారని రైల్వే అధికారులు తెలిపారు. పుష్పక్ ఎక్స్‌ప్రెస్, కసారా లోకల్ ఒకదానికొకటి దాటుతున్న సమయంలో ముంబ్రా-దివా రైల్వే స్టేషన్ల మధ్య ఈ సంఘటన జరిగింది. రద్దీ కారణంగా పలువురు ప్రయాణికులు జారీ పట్టాలపై పడటంతో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా మరికొంత మందికి గాయాలయ్యాయి. వెంటనే వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కొత్తగా విధించిన 10శాతం సుంకాన్ని తగ్గించాలి

## అమెరికాతో చర్చల సందర్భంగా భారత్ డిమాండ్

**న్యూఢిల్లీ,జూన్9(సమయజ్యోతి):**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్ని దేశాల దిగుమతులపై 10 శాతం బేస్‌లైన్ టారిఫ్ విధించాడు.. ఈ నేపథ్యంలో జులై 9వ తేదీ నాటికి ఈ పన్నులు అమలులోకి వస్తాని ఏప్రిల్ 2వ తేదీన యూఎస్ ప్రెసిడెంట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో న్యూఢిల్లీ- వాషింగ్టన్ మధ్య వాణిజ్య ఒప్పందం కొనసాగుతుంది. జూన్ 4వ తేదీన అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీకి చేరుకుంది. ఒప్పందాల అంశంపై రెండు దేశాల మధ్య ఐదోసారి ముఖాముఖి చర్చలు జరిగాయి. ఇక, ఈ సందర్భంగా అమెరికా కొత్తగా విధించిన 10 శాతం బేస్‌లైన్ సుంకాన్ని తొలగించడమే కాకుండా.. జూలై 9 నుంచి ప్రతిపాదిత 16 శాతం అదనపు సుంకాన్ని కూడా అమలు చేయకూడదని భారత్ డిమాండ్ చేసింది. అమెరికా ఈ సుంకాలను తొలగించకపోతే, అమెరికన్ వస్తువులపై ప్రతీకార సుంకాలను కొనసాగించే హక్కు కూడా తమకు ఉంటు-ందని ఈ సమావేశంలో భారత ప్రతినిధులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు ఉంచారు. అలాగే, జూన్ 10వ తేదీన కూడా ఢిల్లీలో మరోసారి భారత ప్రతినిధులతో ఈ బృందం సమావేశం కానుంది. కాగా, ఇరు దేశాల మధ్య ఒప్పందాలపై ఒక సీనియర్ అధికారి మాట్లాడుతూ.. అమెరికా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని అన్నారు. ఇటువంటి పరిస్థితిలో, ఏదైనా ఒప్పందం సమతుల్యంగా, ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలి అని సూచించారు. అమెరికా కూడా ప్రతిస్పందిస్తే, యూఎస్ వస్తువులకు తన మార్కెట్‌ను మరింతగా తెరవడానికి సిద్ధంగా ఉన్నామని భారత్ సూచించింది.. మా వాణిజ్యం పోటీ-తత్వం కాదు, పరిపూరకమైందని సదరు అధికారి తెలిపారు.

# సిఎం రేవంత్‌ను కలిసిన అడ్లూరి, రామచంద్రనాయక్

**హైదరాబాద్,జూన్9(సమయజ్యోతి):**

కొత్తగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడ్లూరి లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు మంత్రిర్గంలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కూడా అఆయనను అభినందించారు. అడ్లూరి ధర్మపురి నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అలాగే శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా నియమితులైన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు ఉన్నత పదవిలో అవాకాం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. .

# సుదర్శన్ రెడ్డి అనుచరుల రాజీనామా

## నేడు బోధన్ బంద్‌కు పిలుపు

**బోధన్,జూన్9(సమయజ్యోతి):**

నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య భగ్గుమంటున్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో సుదర్శన్ రెడ్డి అనుచరులు ఆందోళనకు దిగారు. బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీ, పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. మంగళవారం బోధన్ బందుకు కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. సుదర్శన్ రెడ్డి అనుచరులు రాజీనామా పత్రాలను టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అందజేయడానికి హైదరాబాద్ కు బయలుదేరారు. సీనియర్లను కాదని కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇచ్చారని సుదర్శన్ రెడ్డి అనుచరులు మండిపడుతున్నారు. లోకల్ బాడీ ఎన్నికలలోపు సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోతే బోధన్, నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని సుదర్శన్ రెడ్డి అనుచరులు హెచ్చరించారు.

# తార్నాక హోటల్‌లో తనిఖీలు

## కుళ్లిన చికెన్‌తో బిర్యానీ

**హైదరాబాద్,జూన్9(సమయజ్యోతి):**

హైదరాబాద్ నగరంలో కల్తీ,నాణ్యత లేని ఫుడ్‌తో హోటల్, రెస్టారెంట్ నిర్వాహకులు సామాన్యుల ప్రాణాలు తీస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు వరుస తనిఖీలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. బయట ఫుడ్ తినాలంటేనే భయపడేలా చేస్తున్నారు. ఇష్టారీతిన హోటల్స్ నడుపుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. తాజాగా తార్నాకలోని డెక్కన్ పామ్ రెస్టారెంట్ లో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేశారు. రెస్టారెంట్ కిచెన్ అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. కుళ్లిపోయిన చికెన్ తో బిర్యానీ చేస్తున్నట్లు- గుర్తించారు. అలాగే ఎక్స్ పైరీ డేట్ అయిపోయిన ఫుడ్ ఇంగ్రీడియంట్స్ వాడుతున్నట్లు గుర్తించారు. రెస్టారెంట్ యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు డిప్యూటీ- మేయర్ శ్రీలత. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని హోటల్స్, రెస్టారెంట్లపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కౌశిక్ రెడ్డిపై కేసు కొట్టివేతకు హైకోర్టు నిరాకరణ

**హైదరాబాద్,జూన్9(సమయజ్యోతి):**

భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై నమోదైన కేసును కొట్టేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. కమలాపురం పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసును కొట్టేయాలంటూ కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. 188 సెక్షన్‌ను కొట్టేసింది. పోలీసులు నమోదు చేసిన మిగతా సెక్షన్లలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని ఆదేశించింది. 2023లో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో తనను గెలిపించకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. దీనిపై నోడల్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. ఇప్పటికే దీనిపై కమలాపురం పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు.

# సోనమ్‌కు వివాహేతర సంబంధం

## సుపార్టీ ఇచ్చి భర్త హత్యకు ప్లాన్ మేఘాలయ పోలీసులు వెల్లడి

**ఇండోర్,జూన్9(సమయజ్యోతి):**

మేఘాలయా మర్డర్ కేసులో కొత్త కోణం బయటకు వచ్చింది. ఇండోర్‌కు చెందిన కొత్త జంట .. హనీమూన్‌కు వెళ్లి గల్లంతయన విషయం తెలిసిందే. భర్త రాజా రఘువంశీనీ .. భార్యే హత్య చేయించినట్లు మేఘాలయా పోలీసులు చెబుతున్నారు. సోనమ్‌కు వివాహేతర సంబంధం ఉందని, దాని వల్ల ఆమె కాంట్రాక్టు హంతకులతో భర్తను హత్య చేయించి ఉంటుందని మేఘాలయా పోలీసులు పేర్కొన్నారు. రఘువంశీ, సోనమ్‌లు మే 23వ తేదీన చిరంపుంజి వద్ద మిస్సైయ్యారు. వారం రోజుల తర్వాత రాజా మృతదేహాన్ని ఓ లోయలో గుర్తించారు. కానీ సోనమ్ కోసం వేట కొనసాగింది. వారం తర్వాత ఆమె తన స్వంత ఊరిలో ప్రత్యక్షమైంది. రాజా రఘువంశీ మర్డర్‌కు వివాహేతర సంబంధమే కారణమని మేఘాలయా పోలీసులు నమ్ముతున్నారు. బాయ్‌ఫ్రెండ్ రాజ్ కుశ్వాతో కలిసి భర్త మర్డర్‌కు ఆమె ఎ÷-లాన్ చేసిందన్నారు. కానీ కేసు వత్తిడి వల్ల జూన్ 8వ తేదీన వాళ్లు సరెండర్ అయినట్లు- పోలీసులు చెబుతున్నారు. ఈ కేసులో సోనమ్ భాయ్‌ఫ్రెండ్ రాజ్ కుష్వా గురించి బాధిత కుటు-ంబీకులు మౌనం వీడారు. సోనమ్ వద్ద రాజ్ పనిచేసేవాడని, వాళ్లు ఎక్కువగా ఫోన్‌లో మాట్లాడుకునేవాళ్లు అని రఘువంశీ సోదరుడు విపుల్ పేర్కొన్నారు. కానీ రాజ్ కుష్వాను ఎప్పుడూ చూడలేదని, కేవలం అతని గురించి విన్నట్లు- విపుల్ తెలిపాడు. బహుశా రఘువంశీ మర్డర్ కేసులో సోనమ్ పాత్ర ఉండి ఉంటు-ందని విపుల్ తెలిపారు. కొత్త జంట ముందుగా గౌహతిలోని కామాఖ్యా ఆలయానికి వెళ్లాలని ఎ÷-లాన్ చేశారు. కానీ ఎ÷-లాన్‌ను మార్చుకుని ఎందుకు మేఘాలయా వెళ్లారో తెలియదని విపుల్ తెలిపాడు. హనీమూన్‌కు వెళ్లిన జంట అదృశ్యమైనా.. సోనమ్ ఎలా బ్రతికి ఉందన్న దానిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మే 11వ తేదీన రాజా, సోనమ్‌లు పెళ్లి చేసుకున్నారు. మే 20వ తేదీన వాళ్లు హనీమూన్‌కు వెళ్లారు. ఆ తర్వాత రోజు వాళ్లు షిల్లాంగ్‌లో కనిపించారు. మే 23వ తేదీన పాపులర్ పిక్నిక్ స్పాట్‌కు వెళ్లారు. జూన్ రెండో తేదీన రఘువంశీ మృతదేహాన్ని గుర్తించారు.

# మున్సిపల్ సిబ్బంది నెలకోసారి కచ్చితంగా హెల్త్ చెకప్ చేయించుకోవాలి- టి రాజలింగు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి**

మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో మున్సిపల్ సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ టి రాజలింగు, డాక్టర్ విష్ణు తేజ లు మాట్లాడుతూ మీరు ఆరోగ్యకరంగా అనిపించిన ఎలాంటి లక్షణాలు లేకపోయినా ప్రతి నెల క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సూచించారు. మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న వారు వ్యాధుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రతినెల ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరి ఇన్స్పెక్టర్ వి



శ్యాంసుందర్, రెవెన్యూ ఆఫీసర్ పి కృష్ణ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ ఎంఏ సమీర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఏం గోపికృష్ణ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్పీలు వైద్య ఆరోగ్య శాఖ నుండి ఎస్ కళావతి, హెల్త్ సూపర్వైజర్ ఏఎన్ఎం సుజాత, ఆశలు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు చేయూతనందిద్దాం

## - ప్రధానోపాధ్యాయులు యం. ఆర్

## -అజయ్,నల్లే శివరాజ్

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ.. నారాయణ పేట జిల్లా**

మండల కేంద్రంలోని మురహరి దొడ్డి మరియు కున్సీ గ్రామాలలో సోమవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు కున్సీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అన్ని విధాల అభివృద్ధి చెందుతారని వారి తల్లిదండ్రులకు ఈ విషయాన్ని గమనించి పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరారు. విద్యను అందరికీ అందించాలనే సంకల్పంతో బడిబాట ర్యాలీ...నిర్వహించి విద్యార్థుల్లో ఆసక్తి కలిగించే ప్రయత్నం చేశారు. కొత్త విద్యార్థుల ప్రవేశానికి నమోదు ప్రక్రియ కూడా చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఖాసీం అలీ,అనిత,అశోక్, లక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ చంద్రకళ, అనిత,జయంతి విద్యార్థులు పాల్గొన్నారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసు

## ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు మామూలోడు కాదు

## -కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు మామూలోడు కాదు..మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్నాడని కేంద్ర సహాయక మంత్రి మంత్రి బండి సంజయ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యింది. పథకం ప్రకారమే లొంగిపోయి విచారణకు హాజరయ్యారు విచారణలో ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్ మెంట్ ను బహిరంగ పర్చాలిఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డిపైనే కాదు...నాతోపాటు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతల, జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసిన ఘనడు. ప్రభాకర్ రావువల్ల అనేక మంది జీవితాలు నాశనమైనయ్. ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయి. భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడు...ఆయనవల్ల భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకోలేని దుస్థితిని కల్పించారు.ఎవరి ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలి. ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు? ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు. ఆ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు?కోర్టు నిబంధనలకు లోబడే ప్రభాకర్ రావుపై సీరియస్ గా చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. 18 నెలల పాలనలో ఏ ఒక్క అవినీతి కేసులో విచారణ కూడా ముందుకు సాగలేదు? ఇకనైనా కోర్టులో గట్టిగా వాదనలు విన్పించాలి. ప్రభాకర్ రావుసహా ఆయన వెనుకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని అన్నారు.



# రెవెన్యూ సదస్సులకు స్పందన 600 దరఖాస్తుల స్వీకరణ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో రెవెన్యూ సదస్సులో ఇప్పటివరకు సుమారు 60 దరఖాస్తులు అందాయని తాసిల్దార్ సురేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ సదస్సులకు రైతుల నుంచి మంచి స్పందన వస్తున్నదని, రైతులు తమ భూమి సమస్యలపై పరిష్కారం కోరుతూ దరఖాస్తు అందజేశారని వివరించారు.



# రూ.2.99 లక్షల కోట్లతో అమృత్ 2 అమలు చేస్తున్నాం

## -బండి సంజయ్ కుమార్ వెల్లడి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**


అమృత్ 2 పథకం కింద దేశవ్యాప్తంగా పట్టణాల్లో నివసించే వారికి నీళ్లను అందించేందుకు రూ.2 లక్షల 99 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడించారు. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకుంటున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగా అమృత్ 1, అమృత్ 2.0 కింద తెలంగాణలో మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి పట్టణంలోని నల్లాలబావి వద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తో కలిసి రూ.36.3 కోట్ల వ్యయంతో 'వాటర్ ఇంప్రూవ్ మెంట్' స్కీంకు కేంద్ర మంత్రి శంకుస్థాపన, భూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే...చొప్పదండి మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరికీ సరిపడ నీళ్లను అందించాలనే లక్ష్యంతో అమృత్ 2 పథకం కింద 36 కోట్ల 30 లక్షల నిధులతో పైప్ లైన్, వాటర్ సంప్ ఇతర పనులను చేపట్టేందుకు ఈరోజు నల్లాల బావివద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది. 2015 జూన్ 25న ప్రారంభమైన అమృత్ 1 పథకం కింద (2015-16 నుండి 2019-20 వరకు) కేంద్ర ప్రభుత్వం తన వాటాకింద ఖర్చు 50 వేల కోట్లు ఖర్చు చేసింది. అమ్రుత్ స్కీం ద్వారా దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 1 కోటి 34 లక్షల నీటి కనెక్షన్‌లు అందించగలిగినం. 1 కోటి 2 లక్షల మురుగునీటి కనెక్షన్‌లు అందించాం. వీటితోపాటు 2 వేల 411 పార్కులను అభివృద్ధి చేసుకోగలిగినం. 62 లక్షల 78 వేల ఎల్ఈడీ లైట్లను మార్చుకోగలిగినం. అట్లాగే 2021లో అమృత్ 2.0 పథకం ప్రారంభమైంది. ఐదేళ్లపాటు ఈ పథకం అమలులో ఉంటుంది. ఈ స్కీం కింద కేంద్ర, రాష్ట్రాలు, మున్సిపాలిటీల భాగస్వామ్యంతో ఈసారి 2 లక్షల 99 వేల కోట్లు ఖర్చు చేయాలని నరేంద్రమోదీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్ల రూపాయలను కేటాయించబోతున్నం. మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకోవాల్సి ఉంది. మన రాష్ట్రం విషయానికొస్తే.... అమృత్ 1, అమృత్ 2.0 కింద మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేయబోతున్నం. ఇందులో కేంద్ర వాటా 3 వేల 591 కోట్ల 72 లక్షలు. రాష్ట్ర వాటా కింద 2 వేల 614 కోట్ల 82 లక్షలు. ఎంపిక చేయబడిన మున్సిపాలిటీల వాటా 669 కోట్ల 85 లక్షల రూపాయలు. అమృత్ 1 కింద 11 వందల 53 కోట్లు, అమృత్ 2 కింద 2వేల 438 కోట్లూ నరేంద్రమోదీప్రభుత్వం కేటాయించింది.ఉమ్మడి కరీంనగర్ జిల్లా విషయానికొస్తే అమృత్ 1, అమృత్ 2 కింద మొత్తం 852 కోట్ల 11 లక్షల రూపాయలు కేటాయించినం. అందులో కేంద్ర వాటా 481 కోట్ల 19 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ వాటా 297 కోట్ల 55 లక్షలు, మున్సిపాలిటీల వాటా 73 కోట్ల 37 లక్షలు. అందులో భాగంగానే ఈరోజు చొప్పదండి మున్సిపాలిటీలో అమృత్ 2 కింద 36 కోట్ల 30 లక్షల నిధులతో ఇంటింటికీ నీళ్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో కేంద్ర ప్రభుత్వం 17 కోట్ల 89 లక్షలు, రాష్ట్రం వాటా 15 కోట్ల 11 లక్షలు, మున్సిపాలిటీ వాటా 3 కోట్ల 30 లక్షలు. ఈ పథకము ద్వారా నల్లాల బావివద్ద వాటర్ సంప్, 46.21 కిలోమీటర్ల మేరకు పైప్ లైన్ నిర్మాణంతోపాటు 1500 కే ఎల్ ఈ ఎల్ బి ఆర్ కం ఈ ఎల్ ఎస్ ఆర్ లను ఏర్పాటు చేస్తున్నాం. ఈ స్కీం ద్వారా 2 వేల 800 నల్లా కనెక్షన్లకు నీటిని సరఫరా చేయబోతున్నాం. నిజానికి మన దేశంలో 40 శాతం జనాభా పట్టణాల్లోనే నివసిస్తోంది. 2047 నాటికి ఈ సంఖ్య 50 శాతం కంటే ఎక్కువ కాబోతోంది. పట్టణాల్లో నివసించే వారికి రోజుకు సగటున ప్రతి వ్యక్తికి 136 లీటర్ల నీళ్లు అవసరం. కానీ 60 నుండి 69 లీటర్ల నీరు మాత్రమే అందుతోంది. దీనిని ద్రుష్టిలో ఉంచుకుని మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎంతో దూర దృష్టితో నగరాలు, పట్టణాల్లో నివసించే ప్రతి ఇంటికీ సరిపడా నీటిని అందించంతోపాటు, డ్రైనేజీ సౌకర్యం కల్పించి నీటి భద్రతా నగరాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అమృత్ (అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్) పథకాన్ని ప్రారంభించారు. వాస్తవానికి చొప్పదండిలో ఎప్పుడో ఈ స్కీంను స్టార్ట్ చేయాల్సి ఉండే. గత ప్రభుత్వం సహకరించకపోవడంవల్ల ల్యాండ్ కేటాయించలేదు. లేకుంటే ఈ స్కీం ఇప్పటికే ప్రారంభమయ్యేది. ఇయాళ అన్ని అడ్డంకులను అధిగమించి పథకం పనులకు శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది. వచ్చే ఏడాది చివరి నాటికి ఈ పనులను పూర్తి చేసి చొప్పదండి ప్రజలకు ఇంటింటికీ సరిపడా నీళ్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నేను ఎంపీగా ఉన్న సమయంలో స్మార్ట్ సిటీ, అమృత్ నిధులు రావడం కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధి చేసుకునే అవకాశం లభించడం ఆనందంగా ఉంది. దీంతోపాటు సీఆర్ఐఎఫ్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్లను నిర్మిస్తున్నాం. ఇవిగాకుండా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి అనేక అభివ్రుద్ధి కార్యక్రమాలనుఅమలు చేస్తున్నాం.లిచొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఏమన్నారంటే....లికేంద్ర ప్రభుత్వ సహకారంతో చొప్పదండి పట్టణ ప్రజలకు ఇంటింటికీ నీటిని సరఫరా చేయబోతున్నాం. అతి త్వరలోనే చొప్పదండి ప్రజల దాహార్తిని తీర్చబోతున్నాం. కేంద్ర మంత్రి బండి సంజయ్, సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం.



# గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

## నాటేందకు సిద్ధంగా 40 లక్షల తాటి మొక్కలు -అన్ని కులాలకు ప్రాధాన్యం ఇచ్చిన కాంగ్రెస్

## ఖమ్మంలో గౌడకుల కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపనలో పొన్నం-హాజరైన మంత్రులు భట్టి తదితరులు



ఖమ్మం,జూన్9(సమయజ్యోతి):

గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే.. 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గీత కార్మిక బిడ్డగా తాను మంత్రిగా పని చేస్తున్నా అని, రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్ట పడండని సూచించారు. కుల వృత్తి పరంగా చేసేవారు చేయండని, కానీ పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలన్నారు. తాజా మంత్రివర్గ విస్తరణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చిందని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు శంకుస్థాపన చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... 'గౌడ్‌లకు సంబంధించి కమ్యూనిటీ హాల్ కట్టుకోవాలని నన్ను, మహేష్ కుమార్ గౌడ్‌ను బాలసాని లక్ష్మి నారాయణ కలిశారు. ప్రభుత్వం గౌడ్‌ల సంక్షేమం కోసం పని చేస్తుంది. కమ్యూనిటీ- హాల్ నిర్మాణం కోసం మంత్రుల వద్ద మాట తీసుకున్నా. కమ్యూనిటీ- హాల్ నిర్మాణం కోసం కాంట్రిబ్యూషన్ ఎక్కువ తీసుకుంటే ప్రేమ ఎక్కువగా ఉంటు-ంది. 6 కోట్లతో తెలంగాణలో రెండవ స్థానంలో నేను నిర్మించిన గౌడ భవన్ ఉంటుంది. వేములవాడలో 45 రూమ్‌లతో సత్రం కడుతున్నాం. కుల వృత్తి పరంగా చేసేవాళు చేయండి కానీ.. పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలి' అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం కులగణన చేసింది. కులగణన జరిగే సమయంలో ఎందుకు అని అందరూ ప్రశ్నించారు. నిన్న జరిగిన మంత్రివర్గ విస్తరణలో కూడా ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చింది. గీత కార్మిక బిడ్డగా నేను మంత్రిగా పని చేస్తున్నా. రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్టపడండి. ముగ్గురు మంత్రుల కోసం, ఎంపీ కోసం పని చేయండి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. భగవంతుడు ఏదో కులంలో మన పుట్టు-కకు అవకాశం ఇచ్చాడని, తాను గౌడ కులంలో జన్మించానని, అందుకు ఎంతో గర్విస్తున్నాను అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మనం పుట్టిన కులాన్ని గౌరవించాలి కానీ.. ఇతర కులాలను తక్కువ చేయకూడదన్నారు. కుల వ్యవస్థ, కుల వృత్తులు లేనిదే దేశం లేదు అని.. కుల వృత్తులు అంతరించిపోకుండా ప్రభుత్వాలు పని చేయాలన్నారు. గౌడ వృత్తిని గొప్ప వృత్తిగా చెప్పుకోవాలని, ప్రతిరోజు గౌడ్‌లు తాటి చెట్టు- ఎక్కి దిగడం అంత ఆషామాషీ కాదు అని పేర్కొన్నారు. వెనుకబడ్డ తరగతుల వారికి సమన్యాయం చేయాలనేది కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష అని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. మనం పుట్టిన కులాన్ని గౌరవించాలి కానీ.. ఇతర కులాలను తక్కువ చేయకూడదు. హైదరాబాద్‌లో కొన్ని ఫంక్షన్ హాల్స్, అందులో అయ్యే ఖర్చులు చూస్తే.. పేదవాడి జీవితం మొత్తం నడుస్తుందని అనిపిస్తుంది. హిమాయత్ నగర్ గౌడ సంఘం కమ్యూనిటీ- హాల్ నిర్మించారు. నిజాంబాద్‌లో రెండున్నర ఎకరాల్లో కడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అందరికీ సముచిత స్థానం ఇస్తుంది. కుల వ్యవస్థ లేనిదే దేశం లేదు, కుల వృత్తులు లేనిదే కూడా దేశం లేదు. అందుకే కుల వృత్తులు అంతరించిపోకుండా ప్రభుత్వాలు పని చేయాలి. గౌడ వృత్తి గొప్ప వృత్తిగా చెప్పుకోవాలి. ప్రతిరోజు గౌడ్‌లు తాటి చెట్టు- ఎక్కి దిగడం అంత ఆషామాషీ కాదు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. రేవంత్ రెడ్డి సీఎం, భట్టి విక్రమార్క డిప్యూటీ- సీఎం అయ్యారు అంటే.. కారణం ఖమ్మం జిల్లానే' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాలతో రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దళిత బిడ్డ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క కులగణన చేశారు. రిజర్వేషన్ తీసుకుని వచ్చిన తర్వాతనే ఎన్నికలకు వెళ్దామని చెప్పిన ఘనత కాంగ్రెస్ పార్టీది. అగ్రవర్ణాలు బ్రతికినట్లుగా కింది వర్గాలు కూడా బ్రతికేలా చూసేది కాంగ్రెస్ పార్టీ. సమాజంలో ఉన్న వ్యక్తులు, ముఖ్యంగా పేద వారికి ఫలాలు అందాలనే ఆలోచన కాంగ్రెస్ పార్టీది. గత ప్రభుత్వం 10 ఏళ్లు అధికారంలో ఉండి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. వెనుకబడ్డ తరగతుల వారికి సమన్యాయం చేయాలనేది కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష. వచ్చే సంవత్సరం నాటికి కమ్యూనిటీ- హాల్ పూర్తి చేసుకునే బాధ్యత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిలదే. కులాలను, మతాలను ఇష్టపడితే తప్పులేదు.. ఇతర కులాలను, మతాలను కించపరచడం తప్పు' అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మనకి దేవాలయం వంటిది. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖమ్మం జిల్లా ఎంతో తోడ్పాటు- అందించింది. నైపుణ్యం, చైతన్యం ఖమ్మం జిల్లాలో ఉంది. అధికారంలోకి వచ్చి 18 మాసాలు గడించింది. లక్ష 78 వేల కోట్ల విదేశీ నిధుల తెచ్చాం. పదేళ్ల పాటు- రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. అప్పుల ఊబిలోకి నెట్టి బీఆర్ఎస్ పలాయనం బాట పట్టింది. ఈ నెలలో కార్పొరేషన్, డైరెక్టర్లను భర్తీ చేస్తాం. గుజరాత్ తరహాలో పార్టీ పదవుల ఎంపిక వుంటు-ంది. కార్యకర్తలను నమ్ముకున్న పార్టీ కాంగ్రెస్. క్రింది స్థాయి కార్యకర్తలకు న్యాయం జరుగుతుంది. మీ శ్రమ వల్లనే అధికారంలోకి వచ్చాం' అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

# బాలయ్య అభిమానులకు పండగ

## బర్త్‌డేకు ముందురోజే అఖండ-2 టీజర్ విడుదల

హైదరాబాద్,జూన్9(సమయజ్యోతి):




ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూసిన బాలకృష్ణ అభిమానులకు శుభవార్త అందింది. 'అఖండ 2' టీజర్ వచ్చేసింది. బాలకృష్ణ పుట్టినరోజు జూన్ 10 సందర్భంగా చిత్ర బృందం ఆ సర్‌ప్రైజ్ ఇచ్చింది. బాలయ్య చెప్పిన పవర్‌ఫుల్ డైలాగ్స్, తమన్ అందించిన నేపథ్య సంగీతం అదుర్స్ అనిపించేలా ఉన్నాయి. బాలకృష్ణ- దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన విజయవంతమైన చిత్రం 'అఖండ'కు సీక్వెల్ ఇది. సంయుక్త, ఆది పినిశెట్టి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. దసరా సందర్భంగా సెప్టెంబరు 25న ఈ సినిమా విడుదల కానుంది. బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబో అంటే.. మాస్ ఫ్యాన్స్‌కు పూనకాలే. సింహ, లెజెండ్, అఖండ వంటి సినిమాలతో బాలకృష్ణ ఫ్యాన్స్‌కు మంచి విందునిచ్చాడు బోయపాటి. ఇక ఇప్పుడు నాలుగేళ్ల తర్వాత 'అఖండ'కు సీక్వెల్‌గా 'అఖండ2'తో ఈ కాంబో మళ్ళీ వస్తోంది. ఇప్పటికే మూవీ కాన్సెప్ట్ వీడియోతో అంచనాలు పెంచిన ఈ కాంబో.. ఇపుడు టీజర్‌తో వచ్చింది. బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా అఖండ టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్. బాలయ్య బర్త్ డేకి ఒకరోజు ముందే నేడు సోమవారం టీజర్ రిలీజ్ చేసి ఫ్యాన్స్‌కు ట్రీట్ ఇచ్చారు. టీజర్ పవర్ ఫుల్‌గా సాగింది. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న, మాస్ యాక్షన్ కాన్సెప్ట్‌తో అఖండ 2 తెరకెక్కినట్లు- తెలుస్తోంది. బాలకృష్ణ తన ఉగ్రరూపంతో ఇంపాక్ట్ క్రియేట్ చేశాడు.

# ఫుడ్ డెలివరీ విభాగంలోకి ర్యాపిడో

న్యూఢిల్లీ,జూన్9(సమయజ్యోతి):

మన దేశంలో ఫుడ్ డెలివరీ విభాగంలో స్విగ్గీ, జొమాటోలు జోరు కొనసాగిస్తున్నాయి. ఈ విభాగంలోకి ప్రవేశించడానికి మరికొన్ని సంస్థలు ప్రయత్నించినప్పటికీ నిలదొక్కుకోలేకపోయాయి. ఆయా సంస్థల వైపు రెస్టారెంట్లు మొగ్గు చూపకపోవడంతో అవి విఫలమయ్యాయి. అయితే బైక్, ట్యాక్సీ సర్వీసులను అందిస్తున్న ర్యాపిడో త్వరలోనే ఫుడ్ డెలివరీ విభాగంలో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతోంది. రెస్టారెంట్ల నుంచి చాలా తక్కువ కమిషన్ తీసుకునేలా ర్యాపిడో ఫిక్స్‌డ్ కమిషన్ మోడల్‌ను అనుసరించబోతోంది. దీంతో స్విగ్గీ, జోమాటో ఆందోళనకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రెండు సంస్థల షేర్లు ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. స్విగ్గీ, జొమాటో సంస్థలు ప్రస్తుతం హోటళ్లు, రెస్టారెంట్ల నుంచి 16-30 శాతం కమిషన్ తీసుకుంటున్నాయి. అయితే ర్యాపిడో మాత్రం 8-15 శాతం కమిషన్‌ను మాత్రమే తీసుకునేందుకు హోటళ్లు, రెస్టారెంట్లతో ఒప్పందం కుదుర్చుకుందని తెలుస్తోంది.

# ఓబుళాపురం మైనింగ్ కేసుపై హైకోర్టు విచారణ

## తదుపరి విచారణ నేటికి వాయిదా

## శ్రీలక్ష్మి పాత్రపైనా నేడు మరోమారు విచారణ

హైదరాబాద్,జూన్9(సమయజ్యోతి):

ఓబుళాపురం మైనింగ్ కేసుపై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో సిబిఐ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దోషులు గాలి జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజగోపాల్, అలీఖాన్ వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. సిబిఐ కోర్టు తీర్పు యాంత్రికంగా ఉందని అందులో పేర్కొన్నారు. బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ పిటిషన్లు దాఖలు చేశారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోకుండానే సిబిఐ కోర్టు తీర్పు వెలువరించిందని కోర్టుకు వెల్లడించారు. కేసు విచా రణ సందర్భంలో గాలి జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మూడున్నరేళ్ల పాటు- జైలు శిక్ష అనుభవించినట్లు- వారి తరఫు న్యాయవాదులు కోర్టుకు చెప్పా రు. నేరాలకు పాల్పడినందుకే సిబిఐ కోర్టు శిక్ష వేసిందని సిబిఐ తరఫు న్యాయవాది వెల్లడించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తదు పరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.ఓబులాపురం మైనింగ్ కేసులో ఐఎఎస్ అధికారి శ్రీలక్ష్మిపై తెలంగాణ హైకోర్టు మంగళవారం మరోసారి విచారణ చేపట్టనుంది. 2022లో సిబిఐ సమర్పించిన ఆధారాలు సరిపోవని పేర్కొంటూ తెలంగాణ హైకోర్టు శ్రీలక్ష్మిపై ఉన్న అభియోగాలను కొట్టివేసి, ఆమెను కేసు నుంచి డిశ్చా ర్జ్ చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సిబిఐ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను విచారించిన సుప్రీం హైకోర్టు తీర్పును పక్కన పెట్టి, శ్రీలక్ష్మి పాత్రపై మూడు నెలల్లో విచారణ పూర్తి చేయాలని గత మేలో సిబిఐని ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, తెలంగాణ హైకోర్టు శ్రీలక్ష్మిపై మరోసారి మంగళవారం విచారణ చేపట్టనుంది. ఈ విచారణలో ఆమె నేర ప్రమేయం ఉందా? లేదా? అని నిర్ధారించి, సరైన ఆధారాలుంటే శిక్ష ఖరారు చేసే అవకాశం ఉంది.

# మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఉదారత

## క్యాన్సర్‌తో బాధపడే నిరుపేదలకు ఆర్థిక సాయం



సంగారెడ్డి,జూన్9(సమయజ్యోతి):

తన నియోజకవర్గంలో క్యాన్సర్‌తో బాధపడే నిరుపేదలకు ట్రీట్‌మెంట్ కోసం ఆర్థిక సహకారం అందించాలని నిర్ణయించుకున్నానని పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తెలిపారు. క్యాన్సర్ ట్రీట్‌మెంట్ లక్షల రూపాయలతో కూడుకున్న వ్యవహారం కావడంతో పేదలు ఆర్థికంగా చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయల ఖర్చు చేసినా కొన్ని సందర్భాల్లో క్యాన్సర్ పేషెంట్‌లు బతకడం లేదని, ట్రీ-ట్‌మెంట్ కోసం అప్పులు చేసిన ఆ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గతంలో తాను ఎంతో మందికి సహాయం చేశానని, రాష్ట్రంలోని దాతలు కూడా సహాయం అందించాలనే ఉద్దేశంతోనే ఇలా మీడియా ముందుకు వచ్చానని జగ్గారెడ్డి చెప్పుకొచ్చారు. సంగారెడ్డి పట్టణంలోని సోమేశ్వర వాడకు చెందిన రాణికి బ్రెస్ట్ క్యాన్సర్ రాగా.. ఈరోజు ఆమెను జగ్గారెడ్డి పరామర్శించారు. ట్రీ-ట్‌మెంట్ కోసం నాలుగు లక్షలు రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ... 'రాణికి బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చింది. ట్రీ-ట్‌మెంట్ కోసం ఆర్థిక సహాయం నాలుగు లక్షలు అందించాను. స్పెసిఫిక్‌గా మీడియా ముందుకు రావడానికి ఓ కారణం ఉంది. క్యాన్సర్ ఎవ్వరికీ రావొద్దు. క్యాన్సర్ బాధితులది -టె-న్షన్‌లతో కూడిన జీవితం. క్యాన్సర్ ట్రీ-ట్‌మెంట్ లక్షల రూపాయలతో కూడుకున్న వ్యవహారం కావడంతో పేదలు ఆర్థికంగా చితికిపోతున్నారు. లక్షల రూపాయల ఖర్చు చేసినా కొన్ని సందర్భాల్లో బతకడం లేదు. పేషెంట్ ట్రీ-ట్‌మెంట్ కోసం అప్పులు చేసిన ఆ కుటు-ంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు' అని అన్నారు. నా నియోజకవర్గానికి చెందిన ఆర్థిక స్థోమత లేని పేద క్యాన్సర్ పేషెంట్‌లకు ఆర్థిక సహకారం అందించాలని నిర్ణయించుకున్నా. మొన్న సదాశివపేటలో క్యాన్సర్ పేషెంట్‌కు 10 లక్షల రూపాయలు, ఈరోజు సంగారెడ్డి పట్టణానికి చెందిన క్యాన్సర్ పేషెంట్‌కు 4 లక్షల రూపాయలు ఆర్థిక సహకారం అందించాను. నా వద్దకు ఆరోగ్య సమస్యల ట్రీ-ట్‌మెంట్ కోసం సహాయం కావాలని ఎంతో మంది వస్తారు. వారికి నా ద్వారా సహాయం అందుతుంది. కానీ.. ఎన్నడూ మీడియాలో రాదు, అది నాకిష్టం ఉండదు. ఇలా మీడియా ముందుకు రావడానికి ప్రధాన కారణం.. రాష్ట్రంలో ఎంతో మంది దాతలు ఉన్నారు, క్యాన్సర్ పేషెంట్‌లకు వారి ద్వారా సహాయం దొరుకుతుందనే ఉద్దేశ్యంతో మీడియా ముఖంగా అందించడం జరిగింది' అని జగ్గారెడ్డి చెప్పుకొచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు విచారణ

## విచారణను రికార్డు చేసిన సిట్ అధికారులు

## ట్యాపింగ్‌తో సంబంధం లేదని వెల్లడించినట్లు సమాచారం

హైదరాబాద్,జూన్9(సమయజ్యోతి):

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావును పోలీసులు ప్రశ్నించారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ నేతృత్వంలో విచారణ చేపట్టారు. దాదాపు గంటన్నరగా ప్రభాకర్ రావును దర్యాప్తు బృందం విచారణ చేసి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేస్తోంది. విచారణ పక్రియను మొత్తాన్ని పోలీసులు వీడియో రికార్డింగ్ పెట్టారు. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ విచారణ జరిగింది. పోలీసులు అడిగిన ప్రశ్నలకు ప్రభాకర్ రావు స్పందిస్తున్నారా, ఏ మేరకు సమాధానాలు ఇచ్చారో తెలియాల్సి ఉంది. మొత్తానికి తెలంగాణ పాలిటిక్స్‌ను షేక్ చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడు ప్రభాకర్ రావు సిట్ విచారణ ముగిసింది. సోమవారం విచారణకు వచ్చిన ప్రభాకర్ రావును జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు విచారించారు. దాదాపు ఎనిమిది గంటల పాటు- కేసుకు సంబంధించిన ప్రశ్నలతో ప్రభాకర్ రావును ఉక్కిరి బిక్కిరి చేశారు. ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు సిట్ అధికారులు. మళ్లీ జూన్ 11న విచారణకు రావాలని ప్రభాకర్ రావును ఆదేశించారు సిట్ అధికారులు. మీరు, ప్రణీత్ రావ్, శ్రవణ్ రావు ముగ్గురు తరచుగా ఎందుకు భేటీ- అయ్యేవారు..? శ్రవణ్ రావు ప్రైవేట్ వ్యక్తి అతనికి ఎస్ఐబీతో సంబంధాలే ఏంటి..? అని పోలీసులు ప్రభాకర్ రావును ప్రశ్నించారు. ప్రభాకర్ రావు మాత్రం తన అఫిడవిట్ లోని అంశాలనే తిరిగి చెప్పినట్లు- తెలిసింది. అసలు తనకు ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధమే లేదని.. ఆధారాలు ఉంటే చూపించాలని ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లనే ఎదురు ప్రశ్నించినట్లు సమాచారం. గత ప్రభుత్వంలో ఎస్ఐబీ చీఫ్‌గా పనిచేసిన సమయంలో ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్లు- ఆయనపై ఆరోపణలున్నాయి. ప్రభాకర్ రావు విచారణతో ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని సిట్ బృందం భావిస్తోంది. గత ప్రభుత్వంలో ఎవరు చెబితే ట్యాపింగ్ జరిగిందనే అంశంపై, అలాగే ఎంతమంది రాజకీయ, సినీ ప్రముఖులు, న్యాయమూర్తులు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేశారనే కోణంలో సిట్ ఆయనను విచారించింది. గత ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఆర్థిక సహాయం చేసిన వారి ఫోన్‌లను కూడా ట్యాప్ చేసినట్లు- ప్రభాకర్ రావుపై ఆరోపణలున్నాయి.

# ప్రభుత్వ విప్ ను కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను సోమవారము సిరిసిల్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మటి నర్సయ్య ఆధ్వర్యంలో ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, తంగళ్ళపల్లి, గంభీరావుపేట మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జలగం ప్రవీణ్ , ఎండి హామీద్, మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని పలు అంశాలపై అభివృద్ధి తో పాటు పలు సమస్యలపై వివరించారు.



# ప్రైవేట్ స్కూళ్లలో ప్రతిదీ వ్యాపారమే

## అధికా ధరలకు పుస్తకాలు, డ్రెస్సులు - ఆందోళనలు వస్తున్నా పట్టించుకోని అధికారులు

**విజయవాడ,జూన్9(సమయజ్యోతి):**

ప్రైవేట్ స్కూళ్లతో పాటు కార్పోరేట్ స్కూళ్లలో ప్రతిదీ వ్యాపారంగానే మారింది. ఫీజుల భారమే అనుకుంటే పుస్తకాలు, డ్రెస్సులు, పెన్నులు, పెన్సిళ్లు అన్నీకూడా వ్యాపర వస్తువులుగా మారాయి. భుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లోని పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలి. దీనికి సంబంధించి వారి విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఎంఇఒ కార్యాలయం ద్వారా పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి. ఆ రేట్లకే విద్యార్థులకు పుస్తకాలను ఇవ్వాలి. నోటు- పుస్తకాలు విద్యార్థుల అవసరాన్ని బట్టి తల్లిదండ్రులు సమకూర్చుకోవాల్సి ఉంటు-ంది. అయితే పాఠ్య పుస్తకాలు, నోటు- పుస్తకాలు విక్రయాల్లో ప్రయివేటు- పాఠశాలల యాజమాన్యాల ఇష్టారాజ్యంగా వ్యవ హరిస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేసి వ్యాపారం చేస్తున్నాయి. పుస్తకాల కొనుగోలు ధరల కంటే రెట్టింపు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం నోరు మెదపడం లేదు. ప్రభుత్వ ధరల ప్రకారం ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాల ధరలు రూ.280 నుంచి 700 వరకు ఉన్నాయి. వీటికి తోడు అదనంగా నోటు పుస్తకాలు కొనుగోలు చేయాల్సి ఉంది. పెద్ద తరగతులకు నోటు పుస్తకాల ఖర్చు కాస్త ఎక్కువగా ఉంటుందనుకున్నా గరిష్టంగా రూ.1500 మించి ఉండదు. అన్నీ కలిపి పదో తరగతికి కూడా రూ.2 వేలతో పుస్తకాల ఖర్చు సరిపోవాల్సి ఉంది. అయితే ప్రయివేటు-పాఠశాలలు ఇష్టానుసారంగా పుస్తకాల ధరల మోత మోగిస్తున్నాయి. ఎల్‌కెజి, యుకెజి తరగతులకే రూ.3 వేలకు పైగా వసూలు చేస్తున్నాయి. పెద్ద తరగతులకు రూ.5 వేల నుంచి రూ.12 వేల వరకు వసూలు చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. ఇక హైదరాబాద్, విజయవాడ, విశ్వాఖ పట్టణాల్లో కేంబ్రిడ్స్ తరహా స్కూళ్లలో పుస్తకాలకే ఒక్కో విద్యార్థిపై సంవత్సరానికి కనీస్ 25 వేలు ఖర్చు పెట్టాల్సిం వస్తోంది. తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలన్న విద్యార్థుల తల్లిదండ్రుల ఒకే ఒక్క ఆశ కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలలకు ఆదాయం తెచ్చి పెడుతోంది. తల్లిదండ్రుల నుంచి పాఠశాలల యాజమాన్యాలు వేలకు వేలు ఫీజుల భారం మోపుతున్నాయి. అడ్మిషన్ ఫీజు, బిల్డింగ్ ఫీజు, కంప్యూటర్ ల్యాబ్, ట్యూషన్, స్పోర్ట్స్, స్పెషల్ డేస్, కమ్యూనికేషన్ ప్రోగ్రాం ఫీజులంటూ ఇప్పటికే వేలాది రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యాలు మళ్లీ పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫారం, షూ, టీ- షర్ట్ అంటూ అందినకాడికి దోచు కుంటున్నాయి. నిబంధలకు విరుద్ధంగా యూనిఫాం, టై, బెల్టు, బ్యాడ్జీ, షూ ఇలా అన్నీ తమ దగ్గరే కొనుగోలు చేసి తీరాల్సిందేనంటూ ప్రయివేటు-, కార్పొరేట్ విద్యాసంస్థలు ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. స్కూళ్లలో మౌలిక వసతుల లేమి, విద్యార్థులకు సరిపడా ఆటస్థలాలు లేవు. తరగతి గదుల కొరత ఉంది. అయినప్పటికీ, అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అరకొర వసతులతో పాఠశాలలు నిర్వహిస్తున్నా, ఫీజుల వసూళ్లలో మాత్రం పోటీపడి మరి వసూలు చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు- పుస్తకాల దోపిడీ అదనంగా ఉంటోంది. తమ పిల్లల్ని ఎక్కడ వేధిస్తారోననే భయంతో తల్లిదండ్రులూ ప్రశ్నించడం మానేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు, ఇతర సామగ్రి విక్రయాలపై విద్యార్థి సంఘాలు ఏటా ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. అయితే దోపిడీని అరికట్టే చర్యలు మాత్రం జిల్లాలో ఎక్కడా కానరావడం లేదు. అధికారుల తీరు కూడా ఇందుకు కారణంగా చూడాలి. కఠిన నిబంధలు ఉంటే తప్ప వీటిని కట్టడి చేయలేమని విద్యార్థి సంఘాలు వాపోతున్నాయి.

# మహిళలను కించపరిచిన వారికి శిక్ష పడాల్సిందే

## మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ

**అమరావతి,జూన్9(సమయజ్యోతి):**



అమరావతి మహిళలను కించపరిచిన వారికి శిక్ష పడాల్సిందే అని ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. సాక్షి మీడియాలో రాజధాని మహిళలపై చేసిన వ్యాఖ్యలను ఎవరూ సమర్థించరని పేర్కొన్నారు. అమరావతికి కులం, మతం ఆపాదించడం సరికా దన్నారు. ఇక్కడి ఆడవాళ్లు ఏం తప్పు చేశారని ప్రశ్నించారు. రాజధాని కోసం భూములు ఇవ్వడమే వాళ్లు చేసిన తప్పా?అని నిలదీశారు. వాక్ స్వాతం త్ర్యం పేరుతో మహిళలను నోటి కొచ్చినట్లు- మాట్లాడితే ఊరుకునేది లేదు. అమరావతి రైతులు సాక్షి మీడియాను ఏమైనా అన్నారా? వాళ్లు మళ్లీ రోడ్డెక్కే పరిస్థితిని సాక్షి మీడియా కల్పించింది. అమరావతి గురించి తప్పుగా మాట్లాడటం కొమ్మినేనికి కొత్తేం కాదు. గతంలోనూ అనేకసార్లు ఇలాగే చేశారు. మహిళలను కించపరిచిన కొమ్మినేని శ్రీనివాసరావులో పశ్చాత్తాపం లేదు. ఇంతవరకు మహిళలకు క్షమాపణ కూడా చెప్పలేదని రాయపాటి శైలజ అన్నారు.

# టీవీ చర్చలో మహిళలపై అసభ్య విమర్శలు

### యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్

### సాక్షి కార్యాలయంపై అమరావతి మహిళల దాడియత్నం

### మహిళల పట్ల గౌరవంగా ఉండాలని వెంకయ్య సూచన



**విజయవాడ,జూన్9(సమయజ్యోతి):**

టీవీ చర్చలో అమరవాతి మహిళలను వేశ్యయలతో పోల్చడంపై ఉద్రిక్తత కొనసాగుతోంది. ఈ క్రమంలో టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును ఎపి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని జర్నలిస్టు కాలనీలో ఉన్న ఆయన ఇంటికి వెళ్లి శ్రీనివాసరావును అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుండి గుంటూరుకు తీసుకొస్తున్నారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ ... సాక్షిలో కొమ్మినేని నిర్వహించిన చర్చలో జర్నలిస్టు క్రిష్ణంరాజు చేసిన వ్యాఖ్యల పైన పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. దీనిపై గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసు స్టేషన్‌లో రాజధాని రైతులు, మహిళలు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు శ్రీనివాసరావును అరెస్టు చేశారు. మరోవైపు విజయవాడ ఆటోనగర్‌లోని సాక్షి కార్యాలయం వద్ద అమరావతి మహిళలు ఆందోళనకు దిగారు. కార్యాలయం బోర్డును తొలగించారు. ఈ క్రమంలో సాక్షి యాజమాన్యం కార్యాలయం గేటుకు తాళాలు వేసింది. దీంతో మహిళా నేతలు గేటు ఎక్కి నిరసన తెలిపారు. మహిళలపై అసభ్యకర వ్యాఖ్యల పట్ల జగన్, భారతి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజధాని వాసులు, మహిళలు సాక్షి కార్యాలయంలోకి కోడిగుడ్లు విసిరారు. మరోవైపు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలో సాక్షి దినపత్రిక కార్యాలయం వద్ద మహిళలు ఆందోళన చేశారు. తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్, తెలుగు మహిళలు ఇందులో పాల్గొన్నారు. సాక్షి కార్యాలయం బోర్డును కూల్చి నిరసన తెలిపారు. ఇదిలావుంటే అమరావతి మహిళలను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. భూములిచ్చిన రైతులపై కొందరు నోరు పారేసుకోవడం దారుణమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు అత్యంత హేయమైనవి, సభ్యసమాజం సహించలేనివని చెప్పారు. ఎకరా భూమి ఉన్న రైతులు కూడా రాజధాని కోసం భూములిచ్చారని గుర్తుచేశారు. భవిష్యత్ తరాల కోసం వారు చేసిన త్యాగాలు నిరుపమానమైనవని కొనియాడారు. ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం కలిగించడం క్షమించరాని నేరమని, బాధ్యులైన ప్రతిఒక్కరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వెంకయ్యనాయుడు కోరారు.

# ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అస్వస్థత

### మూలపెద్దమ్మ దేవరలో

### కళ్లు తిరిగి పడిపోయిన అఖిల

**నంద్యాల,జూన్9(సమయజ్యోతి):**

ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అస్వస్థతకు గురయ్యారు. స్పృహ తప్పికిందపడిపోయారు. ఆ వివరాల్లోకి వెళితే.. అఖిల ప్రియ దొర్నిపాడు మండలం డబ్ల్యూ గోవిందిన్నెలో జరిగిన మూల పెద్దమ్మ దేవరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గరుడ దీపాన్ని మోశారు. గరుడ దీపం మోసిన తర్వాత ఆమె అస్వస్థతకు గురయ్యారు. బీపీ కారణంగా స్పృహ తప్పిపడిపోయారు. ఆమెను వెంటనే అంబులెన్స్‌లో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి వైద్యులు ఆమెకు చికిత్స అందిస్తున్నారు. భూమా అఖిల ప్రియ అస్వస్థతకు గురయ్యారని తెలియటంతో టీ-డీపీ శ్రేణులు భారీగా ఆస్పత్రికి చేరుకున్నారు. డబ్ల్యూ గోవిందిన్నె మూల పెద్దమ్మ దేవరకు జిల్లాలో ఎంతో విశిష్టత ఉంది. 11 ఏళ్ల తర్వాత ఇప్పుడు దేవర జరుగుతోంది. ఆదివారం నుంచి దేవర మొదలైంది. మొత్తం మూడు రోజుల పాటు- దేవర జరగనుంది. 8వ తేదీ దేవీ ఉత్సవం జరిగింది. ఈ రోజు(సోమవారం) గండదీప పూజలు జరిగాయి. 10వ తేదీన.. అంటే మంగళవారం ఎల్లమ్మ పూజలు జరుగుతాయి. ఎల్లమ్మ పూజలతో దేవర ముగుస్తుంది. దేవర నేపథ్యంలోనే గోవిందిన్నే జన సంద్రంగా మారింది. బంధుమిత్రులతో గ్రామంలోని ఇళ్లు కళకళలాడుతున్నాయి.

# జర్నలిస్టు కృష్ణంరాజుపై చర్యలు తీసుకోండి

## విజయవాడ సిపికి ఎన్డీఏ మహిళా నేతల ఫిర్యాదు

**విజయవాడ,జూన్9(సమయజ్యోతి):**

విజయవాడ పోలీసు కమిషనర్‌ని ఎన్డీఏ కూటమి మహిళా నేతలు సోమవారం కలిశారు. సీనియర్ జర్నలిస్ట్ కృష్ణంరాజుపై సీపీకి ఫిర్యాదు చేశారు. రాజధాని అమరావతి ప్రాంతంలోని మహిళలను అభ్యతరకరంగా దూషించిన కృష్ణంరాజుని వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ సీపీకి వినతి పత్రం ఇచ్చారు. సీపీని కలిసిన వారిలో టీడీపీ ఏపీ తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు ఆషా, బీజేపీ మహిళా నాయకురాలు బొడ్డు నాగలక్ష్మి, జనసేన నుంచి రవి సౌజన్య, కూటమి మహిళా నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా కూటమి మహిళా నేతలు మీడియాతో మాట్లాడారు. రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజుని వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. రైతులు చేసిన త్యాగానికి ఈ రోజు కృష్ణంరాజు, కొమ్మినేని మాటలు చాలా దారుణంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సాక్షి డిబేట్‌లో రాజధాని అమరావతి మహిళల గురించి అభ్యతరకరంగా మాట్లాడారని వాపోయారు. కృష్ణంరాజు, కొమ్మినేని అలా మాట్లాడటం సరికాదని చెప్పారు. సాక్షి మీడియాకి మొదటి నుంచి రాజధాని అమరావతిపై ఒక చిన్న చూపు ఉందని మండిపడ్డారు. రైతులు చేసిన త్యాగం మరువకూడదని చెప్పు కొచ్చారు కూటమి మహిళా నేతలు. ఆ రాజధాని ప్రాంతంలోనే వైఎస్ భారతిరెడ్డి కూడా ఉన్నారని.. ఇప్పటి వరకు సాక్షి మీడియా ఎందుకు ఖండించలేదని కూటమి మహిళా నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలోని మహిళల గురించి ఈ విధంగా మాట్లాడటం దారుణమని అన్నారు. ఇప్పటికే కొమ్మినేనిని అరెస్టు చేశారని..కృష్ణంరాజుని కూడా వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణంరాజుని వెంటనే అరెస్ట్ చేస్తామని విజయవాడ పోలీసు కమిషనర్ అన్నారని తెలిపారు. జగన్ తమ రాజధానిలో మీ భార్య, పిల్లలు కూడా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకోని మాట్లాడాలని అన్నారు. జగన్ ఎలా మాట్లాడాలో మంత్రి లోకేష్‌ని చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. సాక్షి మీడియా చైర్మన్‌గా వ్యవహారిస్తున్న భారతి రెడ్డి ఇప్పటివరకు ఈ విషయంపై ఎందుకు స్పందించడం లేదని కూటమి మహిళా నేతలు ప్రశ్నల వర్షం కురి పించారు.

# చర్చలో అమరావతి ప్రస్తావన ఎందుకు?

### ఇదంతా ముందస్తు వ్యూహం ప్రకారమేనా

### ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్

**విజయవాడ,జూన్9(సమయజ్యోతి):**

న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు ఎవరినీ క్షమాపణ కోరలేదని ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్‌కుమార్ తెలిపారు. టీవీ చర్చ సందర్భంగా అమరావతిపై అసభ్యంగా మాట్లాడారని, ముందస్తు వ్యూహం ప్రకారమే ఇలా అన్నట్లు అనిపిస్తోందని అన్నారు. చర్చలో ఇలాంటి విషయాలను దూరంగా పెట్టాలని, అలా మాట్లాడే వారి వ్యాఖ్యలను ఖండించాల్సి ఉందన్నారు. కానీ అలా జరగలేదన్నారు. విజయవాడలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆలపాటి మాట్లాడారు. ఎక్కడో కథనం రావడం.. దానిని కావాలని చర్చలో ప్రస్తావించడం చూశాం. అమరావతిని టార్గెట్ చేసి ఇలాంటి వ్యాఖ్యలు చేశారని అనిపిస్తోంది. ఈ వ్యాఖ్యలతో కొందరికి బాధ కలిగి ఫిర్యాదులు చేస్తున్నారు. ఆ ఛానల్‌ను నడుపుతున్న యాజమాన్యం ఎవరో అందరికీ తెలుసు. ఇంత చౌకబారు జర్నలిజం ఎందుకు వచ్చిందో అలోచించాలి. వారి పార్టీ అజెండా కోసం ఈ ఎ÷-లాట్‌ఫామ్‌ను వాడుకుంటున్నారు. ఆంగ్లపత్రిక కథనంలో ఎక్కడా అమరావతి ప్రస్తావన లేదు. చర్చలో ఆ సందర్భాన్ని ఎందుకు జోడించారో వివరణ ఇవ్వాలి. రాజకీయాలు జోడించాల్సిన అవసరం ఎవరికీ లేదని ఆలపాటి పేర్కొన్నారు.

# అరచకానికి కేరాఫ్‌గా మారిన బాబు పాలన

### జర్నలిస్ట్ కొమ్మినేని అరెస్ట్ అప్రజాస్వామికం

### చర్చలో వక్తల అభిప్రాయాలకు యాంకర్‌కు సంబంధం లేదు

### వైకాపా అధినేత జగన్ తీవ్ర విమర్శలు



**అమరావతి,జూన్9(సమయజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిందని వైకాపా అధినేత వైఎస్ జగన్ అన్నారు. ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయని తెలిపారు. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల్ని, మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయకంపితుల్ని చేస్తున్నారని పేర్కొన్నారు.రాజధాని అమరావతిలోని మహిళలను కించపరిచిన నేపథ్యంలో సాక్షి ఉద్యోగి, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస రావు అరెస్ట్ చేయడంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తన ఎక్స్ వేదికగా స్పందించారు. ఏడాది కాలంగా చంద్రబాబు గారు చేస్తున్న అరాచకపు, అన్యాయ పాలనపై ప్రజల తరఫున వీరెవ్వరూ గొంతెత్తకుండా.. ఏడాది తన దుర్మార్గపు పాలన, తన మోసాలు, తన అవినీతి, తన వైఫల్యాలపై స్వరం వినిపించకుండా చంద్రబాబుగారు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అణచి వేయడానికి యత్నిస్తున్నారని తెలిపారు. తాను చేయని వ్యాఖ్యలకు 70 ఏళ్ల వృద్ధుడైన, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుని అరెస్టు చేసి కక్షసాధింపుల విష సంస్కృతిని పతాక స్థాయికి తీసుకెళ్లారని మండిపడ్డారు. సహజంగా ఒక డిబేట్ జరిగేటప్పుడు, వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధం అని వైఎస్ జగన్ సందేహం వ్యక్తం చేశారు. సహజంగానే ఓ డిబేట్‌లో వక్తలు కొందరు అనుకూలంగానూ, కొందరు వ్యతిరేకంగానూ మాట్లాడుతూ ఉంటారని గుర్తు చేశారు. కొన్ని టీవీ ఛానళ్లలో వ్యక్తిత్వాలను హననం చేస్తూ చాలామంది గెస్టులు మాట్లాడిన సందర్భాలు గతంలో మనం చూడలేదా?.. అవి ఇప్పటికీ కొనసాగడం లేదా? అని ప్రశ్నించారు. ప్రజల తరఫున మీడియా నిలవకూడదని, చంద్రబాబు చేసిన తప్పులను ప్రశ్నించకూడదని ఒక పథకం ప్రకారం లేని వాటిని ఆపాదిస్తూ, టాపిక్‌లను డైవర్ట్ చేస్తూ, వక్రీకరిస్తూ, సాక్షి మీడియాపైనా దాడులు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొమ్మినేనిపై చంద్రబాబు కక్ష కట్టడం ఇది తొలిసారి కాదన్నారు. గతంలోనే ఆయన ఉద్యోగాన్ని ఊడగొట్టాడని చెప్పుకొచ్చారు. ఇప్పుడు కూడా తనకు మద్దతుగా లేవన్న కారణంతో ఆయా ఛానళ్లను నియంత్రిస్తూ కక్ష సాధిస్తున్నారని చెప్పుకొచ్చారు. కొమ్మినేని అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నానని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. ప్రజలు మీకు ఇచ్చిన అధికారం ఐదేళ్లే.. అందులో ఏడాది గడిచిపోయిందన్నారు. మిగిలిన నాలుగేళ్ల తర్వాత మీరు చేసిన అన్యాయాలు, అక్రమాలు, అధికార దుర్వినియోగానికి ప్రజలకు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని పేర్కొన్నారు. చేసిన తప్పులకు బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తుపెట్టుకోండంటూ సీఎం చంద్రబాబుకు హితవు పలికారు.

# జర్నలిస్ట్ సంక్షేమ చట్టాల రద్దు

### రద్దు చేసిన వాటిని పునరుద్ధరించాలి

### కేంద్రానికి జర్నలిస్ట్ సంఘాల నిరసన

**విశాఖపట్టణం,జూన్9(సమయజ్యోతి):**

దేశవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలను కేంద్రం రద్దు చేయడం తగదని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా అధ్యక్షులు పి.నారాయణ అన్నారు. ఆయా రెండు చట్టాల రద్దును నిరసిస్తూ ... సోమవారం కలెక్టరేట్ ఎదుట వర్కింగ్ జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలతో శాంతియుత నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన చట్టం 1955లో కేంద్రం అమల్లోకి తేవడం జరిగిందన్నారు. అలాగే వేతనాలు చెల్లింపునకు సంబంధించిన చట్టం 1958 నుంచి అమలు చేయడం జరిగిందన్నారు. అటువంటి చట్టాలను 70 ఏళ్ల తర్వాత రద్దు చేయడం వల్ల జర్నలిస్టులకు తీవ్రంగా నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. కాబట్టి కేంద్రం రద్దు చేసిన ఈ రెండు చట్టాలను జర్నలిస్ట్ ల పరిస్థితులు దృష్టి లో ఉంచుకొని తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వర్కింగ్ జర్నలిస్టుల పరిస్థితి దయనీయంగా మారిందని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో సంక్షేమం కొరవడిందని, అలాగే ఉద్యోగ భద్రతతో పాటు- వేతనాలు చెల్లింపులు, దాడుల నియంత్రణకు సంబంధించి సరైన చట్టాలు లేవని, అందువల్లే మీడియా కమిషన్ ఏర్పాటు-ను తాము ఎప్పటినుంచో స్వాగతిస్తు న్నామన్నారు. వీటితోపాటు- అటాక్స్ కమిటీలు, ఇతర ప్రభుత్వ కమిటీ-ల్లో కూడా జర్నలిస్టుల సంఘాలకు విధిగా ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాసరావు,బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వర్ రావు,కార్యదర్శి కె. మదన్.చిన్న మధ్య తరహా పత్రికల సంఘం అధ్యక్షుడు జగన్మోహన్, జర్నలిస్టు నేతలు వి. శ్రీనివాసరావు, కృష్ణ మూర్తి నాయుడు, శ్రీనివాస్ నాయుడు, కామన్న, కె.వి శర్మ, చక్రి,నాయుడు, సత్య నారాయణ, శ్రీ లత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# చాహల్ ఫ్రాక్చర్స్‌తో ఐపీఎల్ ఆడాడు

## ఆర్జే మహ్వాష్ భావోద్వేగ పోస్ట్



2025లో యుజ్వేంద్ర చాహల్ జట్టు పంజాబ్ కింగ్స్ ఫైనల్‌కు చేరుకుంది. కానీ విరాట్ కోహ్లీ జట్టు %=జదీ% వారిని 6 పరుగుల తేడాతో ఓడించింది. 17 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత RCB IPL ట్రోఫీని గెలుచుకుంది. అందువల్ల, దేశవ్యాప్తంగా సంబరాలు జరిగాయి. ఇంతలో, యుజ్వేంద్ర జట్టు ఓటమిపై గర్ల్‌ఫ్రెండ్ %=జీ% మహ్వాష్ తన బాధను వ్యక్తం చేసింది. మహ్వాష్ సోషల్ మీడియాలో ఒక భావోద్వేగ పోస్ట్‌ను షేర్ చేసింది. ఇప్పుడు ఈ పోస్టు వైరల్ అవుతోంది. చాహల్ మొత్తం సీజన్ గాయాలతో ఆడిన సంగతి చెప్పుకొచ్చింది. మహ్వాష్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో %ౡూ% నుంచి ఇప్పటి వరకు చూడాని చాలా ఫొటోలను పంచుకున్నారు. ఈ చిత్రాల్లో ఆమె యుజ్వేంద్ర చాహల్, ప్రీతి జింటా, పంజాబ్ కింగ్స్ జట్టు ఆటగాళ్లతో వేర్వేరు ప్రదేశాల్లో దిగిన ఫొటోలు ఉన్నాయి. ఒక చిత్రంలో, ఆమె చాహల్, ప్రీతి ఇద్దరితో కనిపించింది..ఈ చిత్రాలతోపాటు చాహల్ గురించి సోషల్ మీడియాలో %=జీ% మహ్వాష్ సుదీర్ఘమైన పోస్టు పెట్టారు. 'అతను పోరాడాడు, గట్టిగా నిలబడ్డాడు. చివరి మ్యాచ్ వరకు ఆడాడు. రెండో మ్యాచ్‌లోనే అతని పక్కటెముకలకు గాయాలు అయ్యాయి తరువాత బౌలింగ్ చేస్తున్నప్పుడు అతని వేలు విరిగిపోయిందని ప్రజలకు తెలియదు. కాబట్టి యుజ్వేంద్ర చాహల్ కోసం ప్రత్యేక పోస్ట్, ఈ వ్యక్తి మొత్తం సీజన్‌లో 3 ఫ్రాక్చర్లతో ఆడాడు. అతను నొప్పితో అరుస్తూ బాధపడుతున్న మనమందరం చూశాము కానీ అతను వెనక్కి తగ్గడం ఎప్పుడూ చూడలేదు.'మహ్వాష్ ఇంకా ఏం రాశారంటే, 'మీ వెంట పెద్ద యోధుడు ఉన్నాడు. జట్టు చివరి బంతి వరకు పోరాడుతూనే ఉంది. ఈ సంవత్సరం ఈ జట్టుకు మద్దతుదారుగా ఉండటం గౌరవంగా ఉంది. బాగా ఆడిన వారు, ఈ ఫొటోస్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ నా హృదయానికి దగ్గరగా ఉన్నారు. వచ్చే ఏడాది కలుద్దాం. అలాగే, టైటిల్ గెలుచుకున్నందుకు %=జదీ%, అభిమానులకు చాలా అభినందనలు..' అని ముగించారు.

# చెన్నై సూపర్ కింగ్స్‌లోకి సంజూ శాంసన్..?

## షల్ మీడియా వేదికగా జోరుగా ప్రచారం

ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ ఆ జట్టును వీడనున్నాడా? చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వెళ్లనున్నాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రస్తుతం ఈ వ్యవహారంపై సోషల్ మీడియా వేదికగా జోరుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సంజూ శాంసన్ షేర్ చేసిన పోస్ట్ ఈ వాదనకు బలం చేకూరుస్తోంది.ఐపీఎల్ 2025 సీజన్ ముగియడంతో సతీమణి చారులత రమేష్‌తో కలిసి సంజూ విదేశాల్లో పర్యటిస్తున్నాడు. అయితే తన భార్య చారులతతో కలిసి రోడ్డు దాటుతున్న ఫొటోను ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్న సంజూశాంసన్.. ఈ పోస్ట్‌కు 'వెళ్లాల్సిన సమయం వచ్చింది'అనే క్యాప్షన్ ఇచ్చాడు. ఈ ఫొటోలో సంజూ శాంసన్ పసుపు(ఎల్లో) లైన్ ధాటుతున్నారు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వెళ్తున్నాని సంజూ శాంసన్ హింట్ ఇచ్చాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో పాటు మేనేజ్‌మెంట్‌తో సంజూ శాంసన్‌కు విభేదాలు తలెత్తాయనే వార్తలు వచ్చాయి. ఈ వార్తలను ద్రవిడ్ ఖండించనప్పటికీ.. టీమ్ కీలక సమావేశాలకు సంజూ శాంసన్ దూరంగా ఉన్న ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ క్రమంలోనే సంజూ తాజా పోస్ట్‌పై అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. చెన్నై సూపర్ కింగ్స్‌లోకి సంజూ శాంసన్ వచ్చేందుకు సమయం ఆసన్నమైందని కామెంట్ చేస్తున్నారు.ఐపీఎల్ 2026లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ధోనీ ఆడటంపై సందేహం నెలకొంది. రిటైర్మెంట్‌పై ఎలాంటి ప్రకటన చేయని ధోనీ త్వరలోనే తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని చెప్పాడు. చెన్నై సూపర్ కింగ్స్ ధోనీకి బ్యాకప్‌గా ఉర్విల్ పటేల్ అనే యువ వికెట్ కీపర్‌ను తీసుకుంది. కానీ సంజూ శాంసన్‌ను వస్తానంటే ధోనీకి సరైన రిప్లేస్‌మెంట్ అతడేనని సీఎస్‌కే మేనేజ్‌మెంట్ భావిస్తుందని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. సంజూ సీఎస్‌కేలోకి రావాలని కోరుకుంటున్నారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో గాయం కారణంగా సంజూ శాంసన్ 9 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. 35.62 సగటు, 140.39 స్ట్రైక్‌రేట్‌తో 285 పరుగులు చేసాడు. ఇందులో ఓ హాఫ్ సెంచరీ ఉంది. రాజస్థాన్ రాయల్స్ తరఫున 4000 పరుగులు చేసిన తొలి ఆటగాడిగా సంజూ రికార్డ్ సాధించాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 41 పరుగులు చేసి ఈ ఫీట్ సాధించాడు. గాయం కారణంగా ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటింగ్ మాత్రమే చేసిన సంజూ శాంసన్.. కొన్ని మ్యాచ్‌ల్లోనే జట్టును నడిపించాడు. ఎక్కువ మ్యాచ్‌ల్లో రియాన్ పరాగ్ రాజస్థాన్ రాయల్స్‌కు సారథ్యం వహించాడు.



# చిన్నస్వామి స్టేడియాన్ని తరలిస్తాం

## సీఎం సిద్ధరామయ్య సంచలన వ్యాఖ్యలు

బెంగళూరులోని చిన్నస్వామి క్రికెట్ స్టేడియాన్ని నగర శివార్లోకి తరలించే విషయాన్ని తమ ప్రభుత్వం పరిశీలిస్తోందని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తెలిపారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో విజేతగా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) నిర్వహించిన విజయోత్సవ వేడుకల్లో తొక్కిసలాట ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. చిన్నస్వామి స్టేడియం బటయ జరిగిన ఈ సంఘటనలో 11 మంది మృతి చెందడంతో పాటు మరో 50 మంది గాయపడ్డారు.ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన సిద్ధరామయ్య.. నగరం మధ్యలో ఉన్న చిన్నస్వామి స్టేడియాన్ని శివార్లలోకి తరలించాలనుకుంటున్నామని చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకే ఈ నిర్ణక్షం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. 'మా ప్రభుత్వం చిన్నస్వామి స్టేడియాన్ని మరొక ప్రదేశానికి తరలించడానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తుంది. ఇలాంటి దురదృష్టకర ఘటన ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగకూడదు. ఈ సంఘటన వ్యక్తిగతంగా నన్ను కలిచి వేసింది. మా ప్రభుత్వానికి తీవ్ర బాధ కలిగించింది. ఈ ఘటన విషయంలో మా ప్రభుత్వం ఎలాంటి తప్పు చేయలేదు. మా తరపున ఎటువంటి పొరపాటు జరగలేదు. ఈ ఘటనకు కారణమైన బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకున్నాం. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత అధికారులపై సస్పెన్షన్ విధించాం. తొక్కిసలాట జరిగిన రెండు గంటల తర్వాతే నాకు సమాచారం అందింది. తొక్కిసలాట మధ్యాహ్నం 3:50 గంటలకు జరిగితే, తనకు సాయంత్రం 5:45 గంటలకు నా దృష్టికి వచ్చింది.నాకు విషయం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులను అలర్ట్ చేయడంతో పాటు ఆసుపత్రికి వెళ్లి బాధితులను కలిసాను. విధానసౌధ ముందు నిర్వహించిన విజయోత్సవ వేడుకకు నన్ను ఆహ్వానించారు. అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోలేదు. చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన ఘటనకు మా ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు.'అని సిద్ధరామయ్య చెప్పుకొచ్చారు.



# భారత జట్టు ముమ్మర సాధన

## ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటన-జూన్ 20 నుంచి లీడ్స్ వేదికగా తొలి టెస్ట్

ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన భారత జట్టు ముమ్మరంగా సాధన చేస్తోంది. జూన్ 20 నుంచి లీడ్స్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌తో డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌కు తెరలేవనుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్‌లు టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. స్టార్ ఆటగాళ్లు లేకుండా శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత జట్టు ఎలా ఆడుతుందా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఇంగ్లండ్ గడ్డపై విజయం సాధించాలంటే.. భారత జట్టు ఏం చేయాలనే విషయాలను మాజీ క్రికెటర్లు సూచించారు. ఓ టీవీ చర్చా కార్యక్రమంలో పాల్గొన్న చతేశ్వర్ పుజారా, ఇర్ఫాన్ పఠాన్, ఆశిష్ నెహ్రా, మైకేల్ వాన్.. నయా కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు విలువైన సలహాలు ఇచ్చారు. ఇంగ్లండ్ పరిస్థితులకు తగ్గట్లు ఆడాలని సూచించారు. స్టార్ ఆటగాళ్ల రిటైర్మెంట్‌తో భారత జట్టు సంధి దశను ఎదుర్కొంటుందని, జట్టులోని ప్రతీ ఆటగాడు విజయం కోసం కృషి చేయాలని చతేశ్వర్ పుజారా అన్నాడు.'ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన భారత జట్టు అక్కడి పరిస్థితులకు త్వరగా అలవాటు పడాలి. అక్కడి కండిషన్స్‌కు తగ్గట్లు ఆడాలి. ఇంగ్లండ్ కండిషన్స్‌లో బ్యాటింగ్ చేయడం అంత సులువు కాదు. చాలా ఓపికగా ఆడాలి. ఒకరికొకరు అండగా నిలవడం చాలా ముఖ్యం. ప్రతీ ఆటగాడు ఎదురయ్యే సవాళ్లను గౌరవించి అధిగమించే ప్రయత్నం చేయాలి. ఈ పర్యటన ప్రతీ ఆటగాడికి కెరీర్‌లో ఎదగడానికి, విజయం సాధించడానికి ఒక గొప్ప అవకాశం'అని పుజారా చెప్పుకొచ్చాడు.భారత మాజీ పేసర్ ఆశిష్ నెహ్రా సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.'నాకు ఇంగ్లండ్ పర్యటన ఎప్పుడూ సవాల్‌గానే అనిపించేది. చాలా సరదాగా కూడా అనిపించేది. అక్కడ పరిస్థితులను అందిపుచ్చుకోవడం చాలా కీలకం. భారత ఆటగాళ్లపై పూర్తి విశ్వాసం ఉంది. బౌలింగ్ విభాగంలో స్థిరత్వంతో పాటు అనుభవం ఉంది.'అని నెహ్రా పేర్కొన్నాడు. ఇంగ్లండ్ పర్యటన శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత జట్టుకు కఠిన సవాలేనని ఇర్ఫాన్ పఠాన్ అభిప్రాయపడ్డాడు. 'ఇంగ్లీష్ కండిషన్స్ ఆటగాడి నైపుణ్యానికి పరీక్షగా నిలుస్తాయి. స్వింగ్, సీమ్ కండిషన్స్ భారత ఆటగాళ్లకు సవాల్‌గా ఉంటాయి. కండిషన్స్‌కు తగ్గట్లు ఆడితే ఇంగ్లండ్‌ను ఓడించి అందర్నీ ఆశ్చర్యపరచవచ్చు.'అని ఇర్ఫాన్ పఠాన్ పేర్కొన్నాడు. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ మైఖేల్ వాన్ మాట్లాడుతూ.. శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా ప్రకటించడం సాహసోపేత నిర్ణయమన్నాడు. 'భారత టెస్ట్ క్రికెట్‌లో ఓ శకం ముగిసింది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలో మరో శకం మొదలవ్వనుంది. ఇంగ్లండ్ సిరీస్‌లో శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్‌గా బాధ్యతలు అప్పజెప్పారు. రోహిత్, కోహ్లీ వంటి గొప్ప ఆటగాళ్ల రిటైర్మెంట్ తర్వాత యువ ప్లేయర్‌ను సారథిగా ఎంపిక చేయడం సాహసోపేత నిర్ణయం. ఈ పర్యటనలో శుభ్‌మన్ గిల్ నిరూపించుకోవాల్సినవి చాలా ఉన్నాయి. ముఖ్యంగా అతను విదేశీ గడ్డపై పరుగులు చేయాల్సిన అవసరం ఉంది. అతనికి ఈ తపన ఉంది. ఈ జట్టుకు రిషభ్ పంత్ రూపంలో వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. అతను తనదైన ముద్రవేయడానికి ఉత్సాహంగా ఉన్నాడు. ఈ ఇంగ్లండ్ పర్యటన భారత టెస్ట్ క్రికెట్‌లో తదుపరి తరానికి గొప్ప నాంది కావచ్చు.




## కెరీర్ ఈ స్థాయిలో ఉందంటే
# అదృష్టమే – అవికా గోర్



యంగ్ హీరోయిన్ అవికా గోర్ గురించి పరిచయం అక్కర్లేదు. చిన్నారి పెళ్లికూతురు సిరియల్లో బాలనటిగా ఎంట్రీ– ఇచ్చి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు సంపాదించుకుంది. తర్వాత హీరోయిన్‌గా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించిన 'ఉయ్యాల జంపాల' చిత్రంతో టాలీవుడ్‌కి పరిచయమైన అవికా గోర్.. అనంతరం వరుస సినిమాలు తీసినప్పటికి, హీరోయిన్‌గా బారీ స్టార్ డమ్ మాత్రం అందుకోలేకపోయింది. అయనప్పటకి ఈ అమ్మడు ఫలితం ఆశించకుండా లైన్ గా సినిమాలు సిరీస్‌లు తీస్తునే ఉంది. అయితే ఇటివల ఓ అవార్డ్ ఫంగ్షన్‌లో మాట్లాడిన అవికా కాస్త ఎమోషనల్ కామెంట్స్ చేసింది.. 'బాలికా వధు'తో మొదలైన నా కెరీర్ ఈ స్థాయికి ఎదగడం నిజంగా నా అదృష్టం. ప్రేక్షకులు ఈ రోజు నాకు ఈ స్థాయినిచ్చిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు. అధికారిక శిక్షణ లేదా చిత్ర పరిశ్రమ నేపథ్యం లేకుండానే ఈ స్టేజ్‌లో ఉన్నాను. కనీసం నాకు ఇంటి నుంచి కూడా సరైన మద్ధతు లేదు. అయినా నటిగా ఒక స్థాయికి ఎదిగినందుకు ఆనందంగా ఉంది. మంచి పాత్రలు వచ్చినప్పుడు బాధ్యతగా నటించి విజయం అందుకునేలా చేయడం ఆర్టిస్టు బాధ్యత. టె–లివిజన్ లేదా సినిమా ఏదైనా సరే నేను ఒకే విధంగా పని చేస్తాను. నేను దానిని తేలికగా తీసుకోలేను. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొని ఒడిదుడుకులను అధిగమించి అనుకున్న స్థాయికి చేరతానని తెలిపింది అవికా.

## మణిరత్నంతో సినిమా చేయాలని ఉంది: అమీర్ ఖాన్



తరచు వార్తలో నిలిచే బాలీవుడ్ స్టార్ హీరోలో అమీర్ ఖాన్ ఒకరు. హింది తో పాటు తెలుగు, తమిళం భాషలోనే కాకుండా దక్షిణాదిలో కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయన. విభిన్న కథలు, విభిన్న పాత్రలతో ఆడియన్స్‌ని అలరిస్తూ ఉంటారు. ప్రస్తుతం 'సీతారే జమీన్ పర్ ' అనే చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ప్రజంట్ ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా వరుస ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా తాజాగా తమిళ దిగ్గజ దర్శకుడు మణిరత్నం గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. అమీర్ ఖాన్ మాట్లాడుతూ.. 'సౌత్‌లో నాకు మణిరత్నం సినిమాలు అంటే చాలా ఇష్టం. ఆయన మంచి విజనరీ. ఎలాంటి సినిమాలను అయినా చాలా బ్యాలెన్స్ చేయగలరు.. చెన్నై వెళ్ళినప్పు డల్లా ఆయనను కలుస్తుంటాను. ఎన్నో సార్లు మేమిద్దరం కలిసి పని చేయాలని అనుకున్నాం కానీ ఏదో ఒక అడ్డంకి వచ్చేది. ఓ సారి మా ఇద్దరి కాంబోలో 'లజో' అనే మూవీ కూడా అనుకున్నాం. కానీ, అనుకోని కారణాలతో అది చేయలేకపోయాం. కానీ ఎన్నటికైనా మణిరత్నం గారితో మూవీ చేయాలని ఉంది. అది భవిష్యత్‌లో నెరవేరుతుందనే ఆశ నాకుంది. ' అంటూ అమీర్ ఖాన్ మణిరత్నం గురించి క్రేజీ కామెంట్స్ చేశాడు. ప్రజంట్ ఈ మాటలు వైరల్ అవుతున్నాయి.



### నెట్టింట పాపులర్.. మన సీత

హీరోయిన్ మృణాల్ ఠాకూర్ గురించి అందరికీ తెలిసిందే. తన అందం, అభినయంతో ఈ ముద్దుగుమ్మ.. స్పెషల్ ఫ్యాన్ బేస్ ను సంపాదించుకుంది. 2018లో 'లవ్ సోనియా' చిత్రంతో బాలీవుడ్‌లో అడుగు పెట్టి.. ఆ తర్వాత 'తుఫాన్', 'ధమాక', 'జెర్సీ' సినిమాల్లో నటించింది. అదే సమయంలో దుల్కర్ సల్మాన్‌తో 'సీతారామం' మూవీతో టాలీవుడ్ ఎంట్రీ– ఇచ్చి.. సీతాగా అందరి మనసులు దోచేసింది. తన వింటేజ్ లుక్, మెస్మరైజింగ్ యాక్టింగ్ తో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. అయితే తాజాగా ఈ ముద్దుగుమ్మకు సంబంధించిన న్యూస్ ఒకటి వైరల్ అవుతుంది..సోషల్ మీడియాలో మోస్ట్ పాపులర్ యాక్ట్రెస్‌గా నిలిచింది మన సీత. నెట్టింట ఆమె కోసమే ఎక్కువగా మాట్లాడుకున్నారట. ఎందుకంటే ఆమెకు సంబంధించిన పిక్స్ ఎప్పుడూ వైరల్ అవుతూనే ఉంటాయి. సినిమాలతో బిజీగా ఉన్నా.. నెట్టింట ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ ను షేర్ చేస్తుంటుంది మృణాల్. హీట్ పుట్టించే ఫొటోలతో పాటు– స్పైసీ క్లిక్స్ ను పోస్ట్ చేస్తుంటుంది. ఆమె క్యాప్షన్ కూడా క్రేజీ ఉంటాయి. దీంతో అమ్మడు పోస్టులు ఎప్పుడు ట్రెండింగ్ లోనే ఉంటాయి. మొత్తానికి ఆమె ఇప్పుడు నెట్టింట మోస్ట్ పాపులర్ నటి అనే అరుదైన ఘనత సాధించింది.

## అఖిల్ అక్కినేని వెడ్డింగ్ రిసెప్షన్

రాజకీయ, సినీ ప్రముఖుల హాజరు

అఖిల్ అక్కినేని వెడ్డింగ్ రిసెప్షన్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో సందడిగా జరిగింది. ఈ వేడుకకు సంబంధించిన కొన్ని ఫొటోలను 'అన్నపూర్ణ స్టూడియోస్' సంస్థ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ప్రస్తుతం అవి వైరల్‌గా మారాయి. అఖిల్– జైనబ్ వివాహం ఈ నెల 6న శుక్రవారం నాగార్జున నివాసంలో జరిగిన సంగతి తెలిసిందే. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సినీ అగ్ర కథానాయకుడు మహేశ్‌బాబు దంపతులు, కోలీవుడ్ హీరో సూర్య, డైరెక్టర్ వెంకీ అట్లూరి తదితరులు వధూవరులను ఆశీర్వదించారు. మరికొందరు సినీ ప్రముఖులతోపాటు– రాజకీయ నాయకులు, క్రీడాకారులు విచ్చేశారు. హైదరాబాద్ నగరంలో పుట్టి పెరిగిన జైనబ్ పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. థియేటర్ ఆర్టిస్ట్‌గా, పెయింటర్‌గానూ ఆమెకి మంచి పేరుంది. పలు దేశాల్లో ఆమె తన పెయింటింగ్స్‌తో ప్రదర్శనలు నిర్వహించారు. ఆమె సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ కూడా! కొన్నేళ్లుగా అఖిల్... జైనబ్ ప్రేమలో ఉన్నారు. ఇరు కుటుంబాల అంగీకారంతో ఈ ఇద్దరూ పెళ్లితో ఒక్కటయ్యారు.






## డెహ్రాడూన్ చేరుకున్న చిరంజీవి అనిల్ రావిపూడి టీం

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి ప్రస్తుతం బ్యాక్ టు– బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఇప్పటికే బింబిసార ఫేం మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో నటిస్తున్న విశ్వంభర షూటింగ్ పూర్తి చేశాడు. విశ్వంభర మూవీ విడుదలకు సంబంధించిన కొత్త అప్‌డేట్ రావాల్సి ఉంది. మరోవైపు అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో చిరంజీవి నటిస్తున్న మెగా 157 ప్రాజెక్ట్ కూడా సెట్స్‌పైకి వెళ్లింది. ఇప్పటికే ఓ షెడ్యూల్ పూర్తయినట్టు– వార్తలు కూడా వచ్చాయి. తాజాగా చిరంజీవి అనిల్ రావిపూడి టీం డెహ్రాడూన్‌లో ల్యాండ్ అయింది. మెగా 157 నెక్స్ట్ షెడ్యూల్ డెహ్రాడూన్‌లో ప్లాన్ చేసింది అనిల్ రావిపూడి టీం. ఎప్పుడో మొదలైన విశ్వంభర కోసం చాలా కాలంగా ఎదురుచూస్తూ నిరాశలో ఉన్న అభిమానులలో అనిల్ రావిపూడి జెట్‌స్పీడ్‌లో మెగా 157 మూవీ షూటింగ్ కొనసాగిస్తూ ఫుల్ జోష్ నింపుతున్నాడు. ఈ సినిమాను షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరంజీవి ఈ చిత్రంలో తన రియల్ లైఫ్ నేమ్ శంకర్ వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. .



## రాజమౌళి మూవీలో విలన్ పాత్ర
## సున్నితంగా తిరస్కరించిన విక్రమ్



ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేక్షకులంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ లో రాజమౌళి– మహేశ్ ప్రాజెక్ట్ ఒకటి. భారీ స్థాయిలో రూపొందిస్తున్న ఈ మూవీలో అగ్ర తారలు ఇందులో భాగం కానున్నారు. అయితే తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది. ఏంటంటే.. తమిళ స్టార్ హీరో విక్రమ్ న్ను ఈ చిత్రంలో కీలకపాత్ర కోసం ఎంపిక చేయగా ఆయన ఈ ఆఫర్‌ను సున్నితంగా రిజెక్ట్ చేశారట. అది విలన్ పాత్ర కావడంతో ఆయన నో చెప్పారని సమాచారం. విక్రమ్ విలన్ రోల్ చేయకూడదని నిర్ణయించుకోవడంతో ఈ అవకాశాన్ని రిజెక్ట్ చేశారని టాక్. దీంతో ఈ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించనున్నట్లు– తెలుస్తోంది. ప్రజంట్ ఈ వార్త వైరల్ గా మారింది. ఇక ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతున్నప్పటికీ. ఇంతవరకు ఈ మూవీలోని ఒక్క పాత్రకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడలేదు. కాగా.. ఇందులో ఆర్.మాధవన్ ఓ కీలక పాత్రలో నటించనున్నట్టు– కూడా ఇటీ–వల టాక్ వినిపించింది. త్వరలోనే ఆయన సెట్స్ లోకి అడుగు పెట్టనున్నట్లు– ప్రచారం. ప్రజంట్ మాధవన్ కూడా డిఫరెంట్ కం–టె–ంట్‌ను ఎంచుకుంటు మంచి మంచి సినిమాలు సిరీస్‌లో నటిస్తూ ఫామ్ లోనే ఉన్నారు. కానీ దీని గురించి కూడా ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.

## నీ ప్రేమ నిరంతర ప్రయాణం
### విఘ్నేష్‌కు విషెస్ చెప్పిన నయనతార



కోలీవుడ్ రొమాంటిక్ కపుల్స్‌లో లేడీ సూపర్ స్టార్ నయనతార, దర్శకుడు విఘ్నేశ్ శివన్ జంట ఒకటి. సుమారు ఏడేండ్ల పాటు– ప్రేమించుకున్న వారు పెద్దల అంగీకారంతో వివాహ బంధంతో ఒకటయ్యారు. పెళ్ళైన 4 నెలలకే సరోగసి పద్ధతి ద్వారా నయన్, విఘ్నేశ్ శివన్ దంపతులు కవల పిల్లలకు తల్లిదండ్రుల య్యారు. ఇక నేడు ఈ జంట మూడో పెళ్లిరోజు. ఈ సందర్భంగా విఘ్నేశ్ శివన్‌కు నయన్ సోషల్ మీడియా ద్వారా స్పెషల్‌గా పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపింది. విఘ్నేశ్‌పై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ.. క్యూట్ ఫొటోలను కూడా పంచుకుంది..ఒకరిపై ఒకరు అంతగా ఎలా ప్రేమ చూపుతారే? ఇది ఎప్పటికీ సమాధానం దొరకని ఆశ్చర్యపరిచే విషయం. కానీ.. నీ రూపంలో దానికి నాకు సమాధానం దొరికింది. నీ ప్రేమను వర్ణించడానికి నాకు మాటలు చాలవు. నా మనసు కోరుకునే ప్రేమవు నువ్వు. ఇద్దరిగా ప్రారంభమైన మన ప్రయాణం నలుగురుగా మారింది. ఇంతకు మించి కోరుకోవడానికి ఏముంది. స్వచ్ఛమైన ప్రేమ ఎలా ఉంటుందో నువ్వు నాకు చూపించావు. నా జీవిత భాగస్వామికి పెళ్లి రోజు శు భాకాంక్షలు' అంటూ నయనతార శుభాకాంక్షలు తెలిపింది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అవి చూసిన నెటిజన్లు నయన్–విఘ్నేశ్ జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685